వాషింగ్టన్ తెలుగు సమితి

# తెలుగు వాణి

## తెలుగు సంవత్సరాది
## విజయ నామ ఉగాది వేడుకలు -2013



### భిన్నత్వం లో ఏకత్వం



ఈ సంచిక లో



www.watsweb.org

# తెలుగు సమితి కార్య వర్గం 2013

నరసింహారావు రాంపల్లి

**తె**లుగుతీయదనముదిశలు ప్రాకగజేయు
సంకల్ప మొప్పెడిసంస్థ ఇదియె
తెలుగుతేజమ్ము ను దివ్యమౌరీతిగా
సతము వ్యాప్తినిజేయు సమితి ఇదియె
అమెరికా దేశానఅపురూపముగ సదా
తెలుగుపటిముజూపివెలుగుచున్న
ముద్దులొలుకుచున్న ముత్యాలసరమిది
మనసులరంజించుమహాతసంస్థ
సభ్యబృందమెల్ల సంతోషమొప్పార
సమితియందు నిలువసాదరముగ
ఈశుకరుణతోడ ఇంపుగొల్పుచునుండి
యెదుగవలయు సంస్థయెదురులేక
అధ్యక్షపదవికి అర్థమ్ము సమకూర్చి
అంకిత భావాన అద్భుతముగ
సేవల నందించి **శ్రీనవీన్ గోలి**యే
హృదయాన నిలుచుగాక

**అనిల్ రెడ్డి** తానుమనసారకృషిజేసి
జనులుమెచ్చు నటులజయకరముగ
కాంతులొలుకుచుండు కార్యక్రమముజేసి
ధరణినిలుచుగాక ధన్యుడగుచు

సాంస్కృతిక కార్యదర్శి / Cultural Secretary



కోశాధికారి /Treasurer



వంశీ కంచరకుంట్ల

అధ్యక్షుడు / President



నవీన్ గోలి

ఉత్తమోత్తమముగక్రొత్తసభ్యులజేర్చి
సిరులపెంపుజేసి చెలువుపెంచి
సంఘనిధుల నెల్లసర్వవేళల యందు
కంటిరెప్ప పగిదికాచు **వంశి**

ఉపాధ్యక్షుడు /Vice President



తానుపాధ్యక్షుడైతాదాత్మ్య మొందుచు
**ఇల్లపాని ప్రసాదు**ల్లమలర
సహకారమందించిసంకల్పశక్తితో
ముందుకేగును గాక ముదము గూర్చి



క్రొత్తతరమువారు ఉత్తమమౌతెల్గు
నుడినినేర్చు కొరకు బడినితాను
తీర్చి దిద్దుచున్న తేజస్వి **మూర్తి**కి
వాంఛితార్థమిడును వాణిసతము

కార్యదర్శి /General Secretary



ప్రదీప్ కన్నెగంటి

మిన్న యైనరీతి **కన్నెగంటి ప్రదీప్**
కార్యదర్శిగా ను ఘనముగాను
చేయగాపనులను చేదోడుగానిల్చి
ప్రమదమిడుచు సాగు సమితిధరను

సాహిత్య కార్యదర్శి/Literary



రామ్ కొట్టి

చక్కనైనరీతిసాహి త్యసేవలన్
అందజేసి నిరతమతులితముగ
అక్షరాలవిరులనమ్మ వాణికొసగి
ప్రమద హృదినివెలుగు **రాము** డెపుడు

వెబ్ గురు /Webmaster



భాస్కర్ గంగిపాముల

నింగికెగయునటుల **గంగిపాముల** వారు
సమితికీర్తిపెంచి చాటిజెప్ప
దృశ్యతోరణమును తృప్తిగా సమకూర్చి
సభ్యుల హృదినలరుసంబరాని

**అష్టదిగ్గజాల**నునట్లు అలరుచున్న
కార్యవర్గమ్ము పనిజేసికరమువేడ్క
జనుల ఆకాంక్షలందీర్చి జగతియందు
నిండునూరేళ్ళు వసుధలో నిలుచుగాక!

# ఈ సంచికలో


షిరిడి సాయి (4)

ఉగాది (5)

భిన్నత్వంలో ఏకత్వం (6)

మా తాతగారి ఊరు - పిల్లల ఇండియా విహార యాత్ర అనుభవాలు (8)

మర్యాద రామన్న - చిన్న పిల్లల కథ (12)

తెలుగు బడి కార్యకర్తలు(13)

కవితావల్లరి (15)

సంక్రాంతి సంబరాలు (16)

పాలవెల్లి పుడమిపైన బుట్టుట - రుక్మిణీ (కులాంతర) వివాహము (20)

జానపద గీతాలు (21)

హాయ్, హాలో (22)

పద వినోదం (23)

ఆరోజుల్లో ... (24)

ఆంధ్రభోజుడు శ్రీ కృష్ణదేవరాయలు (26)

మా ఊరి వంట (28)

2013 రాశిఫలాలు (29)

శిరసు వుండగా మోకాలి పూజ - కథ (32)


Disclaimer: We tried to be as objective as possible, while collecting articles from all Telugu community people; any omissions/incorrect details are entirely unintentional.

# షిరిడి సాయి

మల్లాది శ్రీ



ఓం శ్రీ సాయి

నింబ వృక్ష ఛాయలో నిండైన దైవం
భక్తుల బ్రోచే షిరిడీ ధామం .............. ॥నింబ॥

ఇంటింటి భిక్షాటన వారి పాపాల ప్రక్షాళన
అభయ మిచ్చు దీవెన నీ కను పాలన
సాయీ అని పిలిచితే ఓయీ అని పలికేవు
అంతటిది నీ దయ ఓ సాయీ
మము బ్రోవ నీ కృపను రావోయీ.... ॥నింబ॥

తలచుకొన్న దైవానికి రూపము నీ తేజము
ఖండ యోగ సాధనతో నిత్యము నువు పూర్ణము
వేడుకొన్న వారికి నీపాదమే క్షేత్రము
దీనులవైు చేరగ నీ సన్నిధానము ॥నింబ॥

# మత్తేభము

మూర్తి గొర్తి

పెనుకీర్తుల్ భృతకీర్తనల్ యతిశయంబుల్ డంబులున్ బొంద గో
రు నరాఢ్యుల్ యొనరింపలేరు నిజ సారస్వత్వీరాళిన్ కళా
భినుతిన్ - యెట్లనవేటకున్ వెదకు లుబ్ధున్మానసం బెఝ్ఝనే
వసభూమింగల పుష్ప కుంజ సరసీ విస్తీర్ణ లాలిత్యముల్

# ఉగాది



## శ్రీమతి పాలంరెడ్డి విజయలక్ష్మి


**చై**త్ర శుద్ధ పాడ్యమినాడు వచ్చే ఉగాది తెలుగువారు జరుపుకునే పండుగలలో ముఖ్యమయినది. ఈ రోజునుండే తెలుగు సంవత్సరం మొదలవు తుంది కాబట్టి ఇది తెలుగు వారి మొదటి పండుగ. ఉగాది రోజున క్రొత్తగా పనులు ప్రారంభించడం పరిపాటి. వసంత ఋతువు కూడ అప్పుడే మొదలవుతుంది కనుక ప్రకృతి ప్రసాదించే అన్ని పదార్థాలు క్రొత్తగా మనకు అందుతాయి. కొత్త బెల్లం, కొత్త చింతపండు, పచ్చి మిరప, ఉప్పు, మామిడి కాయలు, వేప పూతలతో కలగలిపి ఆరు రుచులతో తీపి,పులుపు, కారం, ఉప్పు, వగరు, చేదు కూడిన ఉగాది పచ్చడిని చేస్తారు. ఉదయాన్నేలేచి తలంటి స్నానం చేసి, కొత్తబట్టలు ధరించి యథాశక్తి దేవుని పూజించుకుని, ఈషద్రుచుల ఉగాది పచ్చడితో దిన చర్య ప్రారంభిస్తారు. దేవాలయాలకు వెళ్ళి పూజలు చేయిస్తారు. పంచాంగ శ్రవణం చేసి కొత్త సంవత్సరంలో రాశి ఫలాలు, గ్రహ స్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకుని సుఖ సంతోషాలతో ఉండటానికి గ్రహశాంతుల లాంటివి జరిపించు కుంటారు

మత్స్యావతారము ధరించిన విష్ణువు సోమకుని సంహరించి వేదాలను బ్రహ్మ కప్పగించిన సందర్భంగా 'ఉగాది' ఆచరణలోనికి వచ్చెనని పురాణ ప్రతీతి. ఉగాది అన్నతెలుగు మాట 'యుగాది' అన్న సంసఌృత పదానికి వికృతి ఉగాది మరియు యుగాది ఈ రెండు పదాలు వాడుకలో వున్నాయి. 'ఉగ' అనగా నక్షత్ర గమనం ఆగమనానికి ఆది 'ఉగాది' అంటే సృష్టి ఆరంభమైన దినము అనగా ఉత్తరాయణం, దక్షిణాయనములన బడే ఆయన ద్వయం యుగం కాగా. ఆ యుగానికి ఆది (సంవత్సరాది) యుగాది అయ్యింది. బ్రహ్మదేవుడు ఒక కల్పం ప్రళయంతో అంతమై తిరిగి కొత్త కల్పంలో సృష్టిని ఆరంభించిన రోజు కాగా మొదటి సంవత్సరానికి 'ప్రభవ' అని ఆఖరి అరవయ్యవ సంవత్సరానికి 'అక్షయ ' అని పేరు. ఈ ఉగాది ఈ సంవత్సరం ఏప్రిల్ 11న శ్రీ విజయ నామ సంవత్సరంతో మొదలవుతుంది. అలాగే ఇతర భాషల వారు కూడ సూర్యమాన, చంద్రమానాను సారం వేర్వేరు తేదీలలో ఉగాది పండుగ జరుపుకుంటారు.

అందరికి విజయనామ ఉగాది శభాకాంక్షలు

సర్వేజనా సుఖినోభవంతు



**మరిచిన భార్య పుట్టిన రోజు**

అట్లాంటాలో ఉంటున్న శ్రీనివాసరావు ఆ రోజు ఉదయం నుంచి మూడు సార్లు ఇండియా వెళ్ళిన తన భార్యకి ఫోన్ చేసి తన స్నేహితుడి భార్య పుట్టిన రోజు రేపు అని, ఫోన్ చేసి శుభాకాంక్షలు చెప్పమని చెప్పినపుడు ఏమిటి ఉదయం నుంచి చూస్తున్నా. ఈ రోజు నా పుట్టిన రోజు విషయం గుర్తు లేదుగానీ మీ స్నేహితుడి భార్య పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పాలా? అని గట్టిగా అరుస్తున్న సురేఖ మాటలకి నాలుక కరచుకున్న శ్రీనివాసరావు ఫోన్ కట్ చేసి నవ్వుకుంటూ ఆఫీసుకి బయలుదేరాడు.

# భిన్నత్వం లో ఏకత్వం

**నరసింహరావు రాంపల్లి**

పరమేశ్వరునితో సృష్టింపబడిన యీ ప్రకృతి ఒక్కటి గానే కనపడుతుంది కాని అది పంచ భూతాత్మకం. ఆ ప్రకృతిలో జీవ రాశి అనేకం. వాటి రూపాలు వేరు. చేతనత్వము ఉద్భవం ఒక్కటే కాని పెరిగే విధానం వేరు వేరుగా వుంటాయి. ప్రాణం ఒక్కటే కాని జీవన సరళి భిన్నం. ఆలోచనలు వేరు. కాని అందరిలో ప్రవహించేది రక్తమే. జ్ఞానులు యెందరో, వారి యోచనా విధానం వేరు కాని గమ్యం వొక్కటే. మతాలు, కులాలు, జాతులు  వేర్వేరు. కాని మానవత్వం ఒక్కటే. ఒకటి విడిగా వుంటే అది ఒక్కటే కాని అటువంటి ఒకట్లు ఒకటైతే అదే యేకత్వం.

వివిధ మతాల గురువులు, పీఠాధిపతులు, మౌల్వీలు, ఫాదర్లుబోధించే బోధనా మార్గాలు వేరు. కాని అంతరార్థం పరమార్థం ఒకటే. అదే మానవత్వం. తద్వారా మాధవుణ్ని చేరుకొనడం. అనగా పరమాత్మని దర్శించడం.

చాతుర్వర్ణ సృష్టి తనచేతనే జరిగిందని గీతాచార్యులు శ్రీ కృష్ణ పరమాత్ముడు బోధించాడు. చాతుర్వర్ణాల విధి, విధానం నిర్దేశించబడింది. జ్ఞాన బోధపరిపాలన మరియు రక్షణ, పోషణ మరియు సేవ. వాటి పరమార్థం సేవయే.

వివిధ రూపాలలోనున్న ఆభరణాలను ఎంతో ఇష్టంగా ధరిస్తుంటాము. అందులోనున్న బంగారం ఒక్కటే మరియు దాని విలువయూ ఒక్కటే. శక్తి కూడా ఒక్కటే కాని ఆ శక్తి కూడా వివిధ రీతులగా పని చేస్తుంది.

వృక్షానికి శాఖలు అనేకం. దళాలు అనేకం. కాని మూలం ఒకటే. శాఖలు దళాలు వేర్వేరు అనుకోవటం అనాలోచితం.

ఒకరు, ఒకరు కలిస్తే అది కుటుంబం. కుటుంబాలు  కలిస్తే అది సంఘం. సంఘాలు కలిస్తే అది ప్రదేశం. ప్రదేశాలు కలిస్తే రాష్ట్రం రాష్ట్రాలు కలిస్తే అది దేశం. దేశాలు కలిస్తే ప్రపంచం. ఇలా ప్రతి ఒక్కటి ఒకటిగా కాక వేరొక దానితో కలిస్తే అద్భుతమైన శక్తి ఆవిర్భవిస్తుంది.

ఎన్న నీటి బిందువులు ఒక్కటొక్కటిగా కలిసి చిన్న యేరులైవాగులైఉప నదులైనదులై ప్రహిస్తూ చివరగా సలీఉద్రంలో    కలుస్తాయి. అలగే చరాచర  జీవ కోటి సమస్తం చివరికి ఆ పరమాత్మునిలోనికి ఐక్యం కావలిసిందే

వైద్యులు విభిన్న ప్రకియల ద్వారా వైద్యాన్ని అందించి స్వస్థతను చేకురుస్తారు. వారిలోని సేవా నిరతికి లక్ష్యం ఒక్కటే. అది ఆరోగ్యం ఇదే యేకత్వం.

ఎన్ని కులాలుఎన్నెన్ని మతాలుఎన్ని జాతులు ఎన్నెన్ని ఉపజాతులుఎన్ని వైవిధ్యాలు? కాని అందరు సహజీవన యాత్రను చేస్తుంటారు. వ్యక్తిగతంగా ఎవరికివారే అయినా ప్రతి ఒక్కరు దేశ పౌరుడే. ప్రతిఒక్కరికి దేశమంటే అభిమానమే.

ఇంద్రధనువు లోని సప్త వర్ణాలు సమ్మిళితమైతే ధవళ వర్ణమేర్పడినట్లే భిన్న రూపాలలో నున్న మానవులంతా మమత, అనురాగము, అభిమానము, శాంతి, సహనము, మానవత్వము మొదలగు సద్గుణాల కలయికగా నిలిచి ముందు కేగితే మహోన్నతమైన సంతోష సామ్రాజ్యం లభ్యమవుతుంది. భిన్నత్వంలో యేకత్వానికి అర్థం మరియు పరమార్థం ఇదే.

జీవన గతిలో మానవుడు యెందరెందరో భిన్న మైన వ్యక్తులను, భిన్న మైన వ్యక్తిత్వాలను చూస్తుంటాడు. ఆ భిన్నమైన వాతావరణములో అభిన్నత్వమును చూచుటే మానవత్వానికి సరైన అర్థం. ఇది ఆర్ష సంస్కృతికి నిలయమైన భారత దేశానికే చెల్లింది. మహా ఋషులుమహాత్ముల ఉపదేశ సారమూ ఇదే.

పరమాత్మకృష్టమైన ఈ భావనావళిని మదిని నిలిపి మానవులంతా ఆనంద జలధిలో మునక వేయాలని ఆశిద్దాం।

**Sakkhi  Style**
**Redmond, WA-98053**
**https://www.facebook.com/sakkhistyle**
**Phone: 425-698-9400**

Best Wishes

# Swagath

FOOD & GROCERIES

## Swagath Fast Foods

(425)-214-5800

Catering
Homemade Sweats
Lunch/Dinner
Curries To Go
Veg Biryani
Tiffins/Chaat





Get 10% off
All grocery purchases

5554443332
With this coupon
Expires 4/30/13

14504 NE 20th St
Bellevue, WA 98007
*Behind Fred Meyer
(425)-644-3262
SwagathInfo@Gmail.com

Best Wishes

CURRY POINT

Home Style Cooking

Contact Us For

*Daily Lunch To Go
*Curries To Go
*Party Catering
*Vegetable Biryani To Go
*Goat Dum Biryani To Go
*Chicken Dum Biryani To Go

2719 152nd Ave NE
Redmond, WA 98052

425-939-5300
425-497-9998

www.CurryPointOnline.com

# మా తాతగారి ఊరు - పిల్లల ఇండియా విహార యాత్ర అనుభవాలు

**మా తాజ్‌మహల్ దర్శనం**, తెలుగుబడివిద్యార్థి - **అంకురెడ్డి వంటేరు**



**క్రిం**దటి సంవత్సరము 2011 లో మేము ఇండియావెళ్ళి నప్పుడు ఉత్తరభారత దేశాన్ని సందర్శించితిమి. మేము కుటుంబసమేతముగా ఇండియారాజదాని ఢిల్లీనగరానికి హైరాబాదు నుండి విమానంలో వెళ్ళాము. మొదటిరోజు ఢిల్లీలో రెడ్ ఫోర్ట్, కుతుబ్‌మినార్ పార్లమెంటు మరియు ఇతరప్రాంతాలు దర్శించితిమి. మర్నాడు అక్కడి నుండి ఫతేపూర్ సిక్రీ వెళ్ళితిమి. అక్కడ చాల దర్శనీయ ప్రదేశములు కలవు. సాయంత్రమువరకు అక్కడ గడిపాము. మోటార్‌వాహనము కోటకి అయిదు కిలో మీటర్ల దూరములో పార్క్ చేసి గుఱ్ఱము బండిలో కోటవరకు వెళ్ళాము. మర్నాడు ఉదయాన్నే లేచి, తాజ్‌మహల్ దర్శించడానికి బయలు దేరాము. తాజ్ మహల్ సమీపములో మోటార్ వాహనములు అనుమతించరు. అయిదు కిలోమీటర్లదూరములో వాహనములు పార్కింగ్ చేసి గుర్రంబండిలో ఎక్కితిమి. టాంగా ప్రయాణము నాకు చాల కొత్తగా మరియు వింతగా అనిపించింది. టాంగా జనముమధ్యలో నుండి ట్రాఫిక్‌లో హాయిగా గుర్రా లు వెళుతుంటే మనకు చూడడానికి చాల సరదాగా ఉంటుంది. ప్రతిరోజు వేలకొద్ది సందర్శకులు తాజ్‌మహల్ దర్శిస్తారని తెలుసుకున్నాము. ప్రపంచములో ఆరువింతల్లో ఒక వింతగా 2011 సంవత్సరములో ప్రకటించారు. మేము తిరుగు ప్రయాణము లో మథురలో శ్రీ కృష్ణజన్మ స్థలము మరియు బృందావనములో కృష్ణ మందిరములు దర్శించితిమి. మీరు కూడా మీ ఇండియా ట్రిప్లో తాజ్‌మహల్ మరియు బృందావనం చూసి అనందిచగలరు.

**మాడాడీతాత ఊరు.**



నా పేరు **సంజన పులిసేట్టి.** నా తమ్ముడి పేరు **ప్రణవ్**. నేను 4వ తరగతి చదువుతున్నాను. మా తమ్ముడు 2వ తరగతి చదువుతున్నాడు. నేను, నా తమ్ముడు, 2011 వేసవి సెలవులకి మా అమ్మ నాన్నలతో కలిసి మా ఊరు హైదరాబాదుకి వెళ్ళాము. అక్కడ మా అమ్మమ్మ, నాసమ్మ, తాతయ్యలని చూసాము. అమ్మ నాన్నని తాతయ్య అంటాం మరి నాన్న నాన్నని కూడా తాతయ్యే అంటాం. అందుకే నేను నాన్న నాన్నని డాడీ తాత అని ముద్దుగా పిలుస్తాను. మేము హైదరాబాదు వెళ్ళినపుడు చాల ప్రదేశాలు చూసాము. మా డాడీ తాత ఊరు అమలాపురం కూడా వెళ్ళాము. అక్కడ మా డాడీ తాత గారి నాన్న గారు అంటే మా ముత్తాత గారు మరియు మా డాడీ తాత తమ్ముళ్లు, చెల్లెలు ఉన్నారు. అక్కడ వారి పిల్లలు అనగా మా అత్తయ్యలు, మామయ్యలని కలిసాను. అక్కడ వారి పిల్లలయిన మా కొసిన్స్ తో ఆడుకున్నాము. మేమంతా చాల ఆనందంగా గడిపాము. అక్కడ మా డాడీ తాత కొబ్బరి తోట చూసాను. అక్కడ మా డాడీ తాతకి రైస్ (వరి) పొలం కూడా ఉంది. మనం తినే అన్నం ఎలా పండుతుందో చూసి చాల ఆశ్చర్య పోయాను. మీకు తెలుసా మా డాడీ తాతగారి ఊరులో బయట, నూతి దగ్గర స్నానం చేసే వారంట। అక్కడ ఆడ వారు స్నానం చెయ్యడానికి మాత్రమే ఇంటి బయట ఒక స్నానాల గది ఉంది. అలాగే అక్కడ గన్న వరం దగ్గర ఒక పెద్ద బ్రిడ్జీ (వంతెన) ఉంది. అది కూడా చూసాము. ఈ ఫోటో నేను, మా తమ్ముడు, మా డాడీ తాత తోటలో దిగాము.

**Gold n Looks, Ph: 425-922-4712**

**2560, Suite F, 152nd Ave,**

**Redmond, WA 98052**

**http://facebook.com/goldnlooks**



## ముప్వన్నెల జెండా



**ఏ**మండీ! నా పేరు **త్రిష** నేను మొన్న మా తాతగారింటికి వెళ్ళనప్పటి జ్ఞాపకాలు మీతో పంచుకోవాలని ఉందండీ ! చెప్పమంటారా ? అయితే వినండి ! ఇప్పటికి 2 సం။లు అయిందను కుంటా నేను మా అమ్మ, నాన్నలతో కలసి భారతదేశం, అదేనండి ఇండి యా వెళ్ళాను. అది మంచి ఎండా  కాలం అంట. మా తాత, నానమ్మలను చూడగానే నాకు ఎంత సంతోషం వచ్చిందో తెలుసా? వాళ్ళను  నేను చూసి ఎన్నాళ్ళయిందో ! మా మామ్మ నాకు ఎన్నోరకాల వంటలు వండి పెట్టింది కూడా ! అవినా   కెంతో నచ్చాయి (ఇక్కడ పిజ్జాలు, బర్గర్ల కంటె) మేము అక్కడ బోల్డన్ని దేవాలయాలకు వెళ్ళాము. అం దులో చాలా, చాలా దేవుళ్ళ ఉన్నారు. అక్కడ మాకు ప్రసాదాలు కూడా  పెట్టారు. ఎం తరుచిగా ఉన్నాయో !  తిరుపతి ప్రాసాదం. అయితే ఓహ్ ఎంత బాగుందో!  మా తాత గారు నన్ను స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు తీసుకుని వెళ్ళారు. మేము తాతగారి  బం డి (స్కూటరు అంటారు అవి ఇక్కడ ఉండవులే) మీద వెళ్ళాము. ఆ ప్రయాణం మరువలేనిది. నాకు ఆ రోజు పరికిణి అంట అది కట్టారు. ఇది గోప్పగోప్పరోజుల్లో పిల్లలకు వేస్తారంట. అక్కడ మున్వన్నెల జెండా ఎగుర వేసారు. మేమంతా ఆ జెండారు వ ందనం చేసాం. అక్కడ బట్టలు, బంగారు ఆభరణములు భలే! చవుకలే నాకు మా అమ్మ అవిచాలా కోని పెట్టింది. నాకు ఆ బ ట్టలంటే చాల ఇష్టం మొత్తానికి మేము చాల సరదాగా ఆదుకాణాలన్నీ తిరి అలగాము. అక్కడ అంటే భారతదేశంలో మనం ఎ క్కడంటే అక్కడ ఆడు కోవచ్చన్న మాట వీధిలోనూ ఇంట్లోనూ అలావీధిలో ఆడు కుంటుంటే ఎంత బాగుంటుందో! సరే చెప్పాలంటే చాల ఉందిగాని, మా అమ్మ పిలుస్తోంది. మళ్ళీ కలిసి నపుదు మాట్లాడు కుందాం ! సరేనా ?

## మా స్వస్థలము - నాకెంతో ఇష్టము (నికిత గాయత్రి సమిలకొండ)



**నే**ను కిందటి సంవత్సరము ఉగాది పండుగకు మా స్వస్థలమైన వరంగల్లుకు వె ళ్ళాను. అక్కడ మా అమ్మమ్మ తాతయ్యలతో 6 రోజులు హయిగా గడిపాను. మా తాతయ్యతో కలసి చరిత్రాత్మ కమయిన వేయిస్తంభాల గుడి, ఓరుగల్లు కొ టభద్రకాళి సరస్సుదర్శించి చిన్న పడవపై వేరే బిడ్డుకు చేరి గంతులు వేసాము. వాగులో ఈత కొట్టాము. ఇసుకతో ఇల్లు మరియు గుడి కట్టడము నన్ను బాగా ఆకర్షించాయి. ఒక ఆదివారము రోజు బంధువులందరమూ దగ్గరలో ఉన్న రామ ప్ప దేవాలయమునకు విహా యాత్రకు వెళుతూ ఆడిన అంత్యాక్షరిలో మా జట్టు గెలవడం నాకు ఏంతో సంతోషాన్నిచ్చింది. రామప్ప సరస్సులో ఇటుకలు వేస్తే అ వి నీటిపై తేలడం నన్ను చాలా ఆకట్టుకుంది. ఉగాది పండుగరోజు తలంటు స్నానము చేసి ఉగాది పచ్చడి తిన్నాము. వేప పచ్చడి తినడం వల్ల సంవత్సరమంతా శ్లేష్మవాత రోగాలు నశించి అందరు ఆరోగ్యంగా ఉంటారని అమ్మమ్మ చెప్పినసంగతి నే ను మరవలేను. మూడు రోజులపాటు మా మామయ్య నన్ను మా తమ్ముడుని పల్లెటూరైన కన్నేపల్లి  గ్రామానికి తీసుకువెళ్ళి అక్కడ వరిప్రత్తి పంటలు ఎలా పండిస్తారో వివరించారు. మామిడి, జామ తోటలో చాలాసేపు ఆడుకున్నాము. మళ్ళీ వేసవి సె లవుల్లో మా స్వస్థలానికి పోవడానికి ఉత్సుకతతో ఎదురుచూస్తున్నాను.



SUREKHA K. MURTHY
*Real Estate Professional*
(425) 941 0654
*Surekha@SKMHomes.com*
RESIDENTIAL ◆ NEW CONSTRUCTION ◆ INVESTMENTS
www.SKMHomes.com
Skyline Properties, Inc.
50 116th Ave SE, Suite 120, Bellevue, WA 98004

**మాతాతాయి, నానమ్మ ఊరు.**



**స**మాస్కారం! నా పేరు **రిషి**. మా చెల్లి పేరు **అపూరువ.** నేను 6వ క్లాసులో ఉన్నాను. నేను ఇండియాకి వెళ్ళి అమ్మమ్మని, తాతాయ్యని, నానమ్మని చూడగానే నాకు చాల ఆనందం వేసినది. నేను ఇండియాకి వెళ్లినపుడు అందరు ఆనందిస్తారు. అందరం కలిసి చాల చోట్లకి వెళ్లాము. అమ్మమ్మ దగ్గర ఉన్నప్పుడు నేను విశ్వనగర్ కి వెళ్లాను. మా అమ్మమ్మ తన ఆస్తికి ఈ పేరు పెట్టింది. అక్కడ అమ్మమ్మతోపాటు గుడికి వెళ్ళిబాగా చదువు రావాలి అని కోరుకుంటాను. తర్వాత అందరిని కలిసి. అంతా బాగుంది అని చూసుకొని, మళ్ళి ఇంటికి వెళ్ళిపోతాం. తాతగారి తోటి నేను అలా చుట్టూరా నడుస్తాను. అలా నడిచేటపుడు, తాతగారు నాకు అమ్మ మరియు మామయ్య చిన్నపుడు ఎలా ఉండేవారు చెపే వారు. నడవటం పూర్తి అయ్యాక, కొన్ని సార్లు ఆయన నన్ను తన నగల షాప్కి తీసుకువెళ్ళేవారు. అక్కడ దగ్గరలోనే, మా మామయ్య షాప్ కూడ ఉంది. అక్కడ నేను కాసేపు ఉండి మామయ్యకి సాయం చేసి మళ్ళీ మామయ్య బండి మీద ఇంటి వద్ద దిగపెడతారు. నానమ్మ భోజనం బాగా చేస్తుంది. తినేసాక, పవన్ అన్నయ్య, నేను, నాన్న, పెద్దనాన్న, పక్కింటి వాళ్ళు అందరం ఒక్క గంట క్రికెట్ ఆడతాం. రోజు అంతా అలా చేసాక, నేను ఎక్కడికి వెళ్లాను ? ప్రశాంతంగా, మంచం ఎక్కి పడుకుంటాను. ఇక సెలవామరి ? మీ రిషి.

## బాద్... బాద్.. హైదరాబాద్

**గా**లిలో ఎగిరి సముద్రాలు దాటి
వెళ్ళామండీ మేము తాతగారింటికి
చూసాము మేము బహుదినములు బారగా
తాతగారిని, నానమ్మను ఇంకా అత్తయ్యలను
మరియు అనేక బంధుగణములన్

తింటి మండీ బహు చక్కని పండివంటకముల్,
ఆడి, పాడితి మండీ కేరింతలతో ముద్దు ముచ్చట్లతో
నేర్చితి మండీ తెలుగు తనపు కట్టు బొట్టులన్
చూసితిమండీ ఆంధ్రా అందాలు బాగుగ

చాదరు ఘటు దాటి చార్మినారును
జుమామసీదు దాటి జూలోని గణములను,
సాగరము నడుమ విరియు సిద్ధార్థుని
గంటి మండి అప్పుడు తనివితీర



బిర్లామందిరమున వెలసిన శ్రీనివాసుని
కొలిచితిమండీ బహు భాగ్యము లరయగ,
ఎక్కితిమండీ కొండలన్, కోటలన్ గోల్కొండనుంచూడ
పొందితిమండీ ఎనలేని ఆనందము
విడిచి వచ్చితి మండీ మేము రాలేక రాలేక !

**హిమజ - పవన్ కొట్టి**

**Aloka Dugar,**
**New York Life Insurance Agent**






## భీమవరం బుల్లోడు




"**అ**ందరికీ నమస్కారం ! నాపేరు **రిఖిల్** గంగిపాముల, నా ఆక్క పేరు **మేఘన** గంగిపాముల. 2011 జనవరి నెలలో నేను, అక్క మరియు అమ్మ నాన్నలతో కలిసి మా తాత గారి వూరు భీమవరం వెళ్ళాం, మా తాత గారి వూరు అంటే మాకు చాల ఇష్టం. మా తాత గారి ఇంటిలో చాల మొక్కలు, పక్షులు మరియు చిన్నకుక్క పిల్ల ఉంటాయి. నాకు కుక్క పిల్ల అంటే చాల ఇష్టం. నేను దానితో బాగా ఆడుకునేవాడిని. అక్కకు మా తాత గారి ఇంటిలో ఉన్న ఊయల (ఈ ఫోటోలో చూడండి) అంటే చాల ఇష్టం. మా భీమవరం లో మావుళ్ళమ్మ అనే దేవత గుడి వున్నది. మా అమ్మ నాన్న లకి ఆ గుడి అంటే చాల ఇష్టం. మాకు కూడా చాల ఇష్టం. ప్రతి సంక్రాంతి కి అక్కడ తీర్ధం జరుగుతుంది. తీర్ధంలో మేము చాల బొమ్మలు కొనుకున్నాం. ఈ ఫోటోలో నేను వేసుకున్న కళ్ళజోడు ఆ తీర్ధంలో కొన్నదే. మీకు నచ్చిందా ? నచ్చితే నాకు చెప్పండి, ఈసారి వెళ్ళినప్పుడు మీకు కూడా తీసుకువస్తా !"

## , బారత దేశం ? నా కెంతో ఇష్టం



"నా పేరు **ఆశ్రిత** రెడ్డి కంచరకుంట్లమేము 2011లో మా బాబాయ్ పెళ్ళికి ఇండియా వెళ్ళాము. పెళ్లి లోనేను మా అత్తలు, మామలు అక్కలు, అన్నలు అందరితో కలిసి ఆడుకున్నాను. అప్పుడే తెలిసింది నాకు ఇంతమంది బంధువులు వున్నారు అని. నేను కొత్త కొత్త పట్టు లంగాలు వేసుకొని హంగామా చేశాను. ఇండియా లో నాకు జామకాయలు తెగ నచ్చేసాయి. మా తాత, నాని కి చాలా కబుర్లు చెప్పాను. నా స్నేహితుల గురించి, స్కూల్ గురించి ఇక్కడ అందరి గురించి. మీ గురించి కూడా చెప్పాను అండి, ఇక్కడ తెలుగు సమితి వుంది అంని నేను పార్టిసిపేట్ చేసి ట్రోఫి తెచ్చుకున్నాను అని. మా తాతయ్య నన్ను బైక్ పైన తిప్పారు. నాకు ఇండియా లో బైక్ మరియు ఆటో చాల నచ్చింది, ఎందుకో తెలుసా సీట్ బెల్ట్ అవసరం లేదు కాబట్టి హ! హ! హ! మా అమ్మ అమ్మమ్మల తో షాపింగ్ చేశాను ఇంకా ఇండియా చాలబాగుంది అందరు బంధువులతో సంతోషంగా గడిపాము. మేము అందరం కలిసి తిర్ధ యాత్రలకి వెళ్ళాము, మా సాయి బాబా దగ్గరికి కూడడా వెళ్లాము, అదే అండి షిర్డీ కి చెప్పడం మర్చిపోయాను అక్కడ నాకు ట్రైన్ కూడా చాల బాగా నచ్చింది ఇప్పుడు నా అమ్మ నాన్న లను అడుగుతున్నాను మల్లి ఎప్పుడు ఇండియా **వెళ్దాం** అని?, వెళ్లి వచ్చాక మళ్ళీ మీకు చెప్తానే, అప్పటి వరకు సెలవు".

ప్రేమతో మీ చిట్టి "ఆశు"


**Savitha Karuhatty**,

Herbal Products Distributor

8704, 236th Ave NE, Redmond WA 98053

Tel# 425 968 2768

https://www.facebook.com/savitha.sampath.7



# మర్యాద రామన్న - చిన్న పిల్లల కథ

## రామ్ కొట్టి



**ఒ**క రోజు నలుగురు అన్నదమ్ములు ఒక పిల్లిని తీసుకొని వాళ్లకి తీర్పు (**Judgment** ) చెప్పమని మర్యాద రామన్న సభకు వచ్చారు. మర్యాద రామన్న ఏమీ జరిగినది అని అడిగిన వెంటనే, నలుగురిలో పెద్ద వాడు, అయ్యా! మాది పత్తి (**cotton**) వ్యాపారం (**Business**) మాకు ఒక పెంపుడు పిల్లి (**Cat**) ఉన్నది. దాని నాలుగు కాళ్ళు మేము నలుగురం పంచుకున్నాం. పెద్దవాడిపైన నేను నా కాలుకి బంగారు కడియం చేయించుకు న్నా అని చెప్పి, రెండోవాడి వైపు చూపించాడు. అప్పటివరకు మౌనంగా ఉన్న రెండోవాడు, నా కాలుకి నేను వజ్రాల కడి యం చేయించుకున్నాను అని చెప్పి మూడో సోదరుని చూపించాడు, విచారంతో చూస్తున్న మూడో సోదరుడు ఇలా పిల్లి మూడో కాలిని చూపిస్తూ, తను వెండి కడియం చేయించి చాల అమితంగా చూసుకుంటున్న సమయంలో నాలుగో వాడి కాలుకి దెబ్బ తగిలితే, తైలంతో కట్టు కట్టాడు. ఆపిల్లి కుంటూకొంటూ వెళ్లి దీపపు ప్రమిద మీద పడి తన నాలుగో కాలుకి మంటలు అంటించుకొని, పరుగెత్తి పత్తి గోదాంలో పడింది . పత్తి మొత్తం మంటలో కాలిపోయినది. నాలుగో కాలుకి ఉన్న తైలం కట్టు వల్లనే ఈ నష్టం జరిగినది కాబట్టి నాలుగో వాడే ఈ నష్టం మొత్తం భరించమని అడుగుచున్నాం, మీరే తీర్పు చెప్పాలి, అని జరిగినది చెప్పారు. మర్యాద రామన్న చిరు నవ్వుతో, ఊరి పెద్దలవైపు చూసి, దీనికి మీరు ఏమి అంటారు ? అని అడిగిన వెంటనే, ''సముచితంగానే ఉంది'' అని సమాధానం చెప్పారు. ఐతే నా తీర్పు వినండి ''పిల్లి కి ఉన్న మిగిలిన మూడు కాళ్ల సహాయంతోనే కదా పిల్లి పరుగెత్త కలిగినది కాబట్టి మిగిలిన ముగ్గురు అన్నదమ్ములు ఆ నష్టాన్ని భరించాలి'' అని చెప్పిన వెంటనే సభలో కరతాళ ధ్వనులు వినిపించాయి.

**తెలుగువాడు** మావాడని
తమిళనాడు నంబ ఆళ్ళని
భరతమాత మేరా నేతని
సర్వులు మెచ్చిన **సర్వేపల్లి**



**డాక్టర్నైతే --**

నేను ఒక **MD** డాక్టర్నైతే
నాకొక చిట్టి **BAG** ఉంటే
నిండా మందులుంటే
టాబ్లెట్ టుబ్లెట్ టానిక్ సీసా
జ్వరాలు వస్తే తగ్గిస్తా
అమెరికా అంతా తిరిగొస్తా
గుండెను తీసి గుండెను వేసి
యమలోకం నుంచి తిరిగి రప్పిస్తా!

**Susan Labounty & Jennifer Tung DDS,**
**15613 Bel-Red Road, Building B,**
**Suite C, Bellevue, WA 98008**
**http://www.labountydds.com/**



# తెలుగు బడి కార్యకర్తలు

## తెలుగు బడి కార్యకర్తలకు ఇదే మా అభినందనలు

అనుష ఆకెళ్ళ
అరుణ రెడ్డి
అశోక్ కడవకొల్లు
దేవకీ తాడేపల్లి
గాయత్రి వంశీ
హను పిన్నంరాజు
ఇందు వంటేరు
కళ్యాణి కందిమళ్ళ
కుమార్ శిస్త

లక్ష్మి వంటేరు
మాధవి గురజాల
మనోహర్ వంటేరు
మూర్తి గొర్తి
నిహారిక పాటిబండ
ప్రతిభ కుండవరం
శైలజ పిప్పళ్ల
శివ చంద్రమౌళి

సౌమ్య మాఘం
శ్రీ వాసంతి విన్నకోట
శ్రీలక్ష్మి పర్వతనేని
శ్రీనివాస్ పోతుకుచి
శ్రీనివాస్ రెడ్డి ఎర్రగోవుల
శ్రీరామ్ చిత్రపు
సునీల్ మారడ
వెంకట్ రెడ్డి పురం

## తెలుగు బడి వివరాల కొరకు సంప్రదించండి :-

**HTCC Bothell:** శివ చంద్రమౌళి (telugubadibothell@watsweb.org);
ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు

**Snoqualmie Fire Station**: అశోక్ కడవకొల్లు (telugubadisnoqualmie@watsweb.org)
ఆదివారం సాయంత్రం 6:30 గంటల నుంచి 8:00 గంటల వరకు

**Redmond Veda Temple:** మూర్తి గొర్తి (telugubadi@watsweb.org)
ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు

**Iskon Temple:** మనోహర్ వంటేరు(telugubadisammamish@watsweb.org)
ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు

**Positive Ally, After School Care**
**22330 NE Marketplace Drive, Suite 121, Redmond, WA-98053**
**22641 NE Inglewood Hill Road, Suite 665, Sammamish, WA**
positive ally Academy for Leadership and Lifeskills for Youth
http://www.positiveally.org/

RESIDENTIAL NEW CONSTRUCTION INVESTMENT



## *Why is it a great time to buy?*

- We hit bottom already
- Prices are low and rising
- Increasing prices + Low interest rates + Low down = Excellent return on your investment

## *Why is it a great time to sell?*

- Rising prices may allow you to now sell with a gain
- Great time to downsize or upsize and still take advantage of market appreciation.

*"Tina has gone above and beyond to help me accomplish my real estate goals. She is not only my realtor, I now call her my friend." - Sujatha P -*

## *Let's explore your options together.*

I will help you navigate today's competitive market to attain your real estate objectives.



**Tina Terada-Santos**
MBA, CDPE, CFS
Realtor/Consultant
RE/MAX Integrity

**425-681-7061**
Tina@NWRealtyConnection.com
Www.NWRealtyConnection.com

Information deemed reliable, but not guaranteed. Financing options subject to change. Each office is independently owned and operated.



# Best in Class™
## Education Center

**Math · English · Test Prep · SAT/ACT**

**Math & English Enrichment**
- Hands on instruction from qualified teachers
- Vocabulary, grammar, and writing
- Problem solving
- Weekly assessments






**Beginners in Class**
- Designed for ages 3.5-5 years old
- Number and letter recognition
- Confidence building

**Gifted Test Preparation**
- For the academically gifted
- ITBS, CogAT, Stanford
- Practice tests & test taking skills

| | | | | |
|---|---|---|---|---|
| Bellevue 425.453.9532 | Bothell 425.368.3069 | Issaquah 425.272.1328 | Redmond 425.292.1818 | Seattle 206.341.9914 |
| Renton 425.333.7333 | Woodinville 425.368.3008 | Northgate 206.801.6688 | Lynnwood 425.741.3000 | Franchise Available! 1.888.683.8108 |

*Give your child the gift of a lifetime*

BestinClassEducation.com

# కవితావల్లరి

## అడప పద్మ

## రంగులకల

చిట్టిపొట్టి జడంతో పట్టుపరికిణీ వేసుకొని
చెట్టుక్రింద కట్టుకొన్న బొమ్మరింటితో ఆడాలని వుంది
ఆరుబయట పడకేసి చుక్కలతో
దోబూచులాడే చందమామయ్యని చూస్తూ
పెదరాశి పెద్దమ్మ కథలు వినాలని వుంది
బిక్కమొగమేసుకొని బడిలో అడుగుపెట్టి
గంటకొట్టగానే గోల చేస్తూ
పలకా బలపం పట్టుకొని పరుగెత్తాలని వుంది
పుట్టినరోజు పండక్కి తియ్యని మిఠాయిలు
తనివితీరా నేస్తాలకు పంచిపెట్టాలని వుంది
వానచినుకులతో అల్లరిగా ఆటలాడుతూ
ఇంద్రధనుస్సులో రంగులు లెక్కకడుతూ
చిలిపిగా చిందులు వేయాలని వుంది
నాన్న వీపుపై ఉప్పుకట్ట ఎక్కుతూ
తోబుట్టువులతో గిల్లికజ్జాలు పెట్టుకొని
అమ్మ ఓదార్చే బుజ్జగింపులు కావాలని వుంది
చిన్ననాటి చెలిమి చెదరిపోయినా
తరలిపోయిన బాల్యం తిరిగి రాకపోయినా
పసితనపు పూదోటలో రంగుల కలలు
కంటూ హాయిగా నిద్రించాలని వుంది !

## ప్రేమంటే ఏమిటంటే

ప్రేమంటే
వేకువలో వెన్నల్లో నిన్నే వెదుక్కుంటూ
సంపెంగల గుబాళింపులా మొగలి పుప్పొడిలా
పరిమళించే అందమైన జ్ఞాపకాలు
ప్రేమంటే
కనులతో చెప్పుకునే ఊసులు
మనసుతో చేసుకునే బాసలు,
మూగగా అందించే ఆరాధనలు.
ప్రేమంటే
చెంగల్వ కొలను చుట్టూ
తమకంగా తిరుగాడే తేటిలాంటి
తొలివలపును మదిలో దాచుకుని
తుదివరకు ఆస్వాదించే మధురస్మృతులు.
ప్రేమంటే
తావులు మారినా తనువులు వేరైనా
మనసులు దూరమైనా చేరువైనా ఎద
అర్పణ చేసి జీవితాన్ని నీరాజనం ఇచ్చేదే !

## నీకు తెలుసా -- అశోక్ కడవకోల్లు

"ఆకాశంలో గాలిపటంలా
ఎగిరేనా ఆశల చిలకా ..
రెపరెపలాడే నీఆశకు
ప్రాణం పోసేదెవరో తెలుసా ??
ఆమనిపాటకు పల్లవి పాడే
కమ్మనికోకిలపలుకా..

నీ గొంతులో పాటకు ప్రాణం పోసిన
ఆ గాయనిఎవరోతెలుసా??
ఆకశమంతా నాదే నంటూ
పరుగులుతీసే ఓ వెన్నెల తునకా.
నీ వెలుగుల వెనుక కాంతులుజిమ్మే
ఏ కన్నులు ఎవరివోతెలుసా??

# సంక్రాంతి సంబరాలు

## 2013
















ankranthi Sambaralu

## INDIAN CUISINE

BELLEVUE 425-641-4442

BOTHELL 425-481-6900

## FOODS

REDMOND 425-861-3800

BOTHELL 425-483-3000

ISSAQUAH 425-313-1983

## VIDEO

REDMOND 425-881-6925

## BAKERY

REDMOND 425-881-6284

## CHAT & SWEETS

REDMOND 425-881-6284

# mayuri FAMILY OF BUSINESSES

THANK YOU FOR YOUR CONTINUOUS PATRONAGE TO OUR FAMILY OF BUSINESSES


mayuri
షడ్రుచులలోని తీపి నవరసాలోని సంతోషం మీ సొంతం కావాలని
కోరుకుంటూ మీకు మరియు మీ కుంటుంబ సభ్యులందరికీ
మయూరి నుండి శ్రీ విజయ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు .
రుచికి సుచికి మరియు ఆత్మీయతకు ఎల్లపుడు మీ మయూరి కే
MAYURI FOODS | REDMOND
2560 152ND AVENUE NE
REDMOND, WA 98052
425.861.3800
MAYURI FOODS | BOTHELL
20611 BOTHELL-EVERETT HWY
BOTHELL, WA 98012
425.481.6900
MAYURI FOODS | ISSAQUAH
710 NW GILMAN BLVD
ISSAQUAH, WA 98027
425.313.1983
MAYURI INDIAN CUISINE | BELLEVUE
15400 NE 20TH STREET
BELLEVUE WA 98007
425.641.4442
MAYURI INDIAN CUISINE | BOTHELL
20611 BOTHELL-EVERETT HWY
BOTHELL, WA 98012
425.481.6900
MAYURI BAKERY, SWEETS & CHAT
2560 152ND AVENUE NE
REDMOND, WA 98052
425.81.6284
MAYURI VIDEOS
2560 152ND AVENUE NE
REDMOND, WA 98052
425.881.6925
WWW.MAYURISEATTLE.COM | WWW.MAYURIFAMILY.COM | WWW.MAYURIBAKERY.COM

# పాలవెల్లి పుడమిపైన బుట్టుట - రుక్మిణీ (కులాంతర) వివాహము

## డా . జగన్నాథస్వామి ఇరగవరపు విరచితము

**ఆ**టవెలది

క్షీర సాగరుండు కినుకతోనడిగెను
ఇల్లరికము నున్న విష్ణువర్యు
నింత కించ పఱుచ నీకిది భావ్యమా
మామ యిచ్చు కట్న మంత బొంది

*(Ocean of milk accousted matrilocal Vishnu and blamed Him for ignoring the importance of Father in law)*

ఆటవెలది

నాది నాభి లోని నాభిని త్రోడించి
శివుని కిచ్చి నన్ను సిగ్గు పరచి
కల్ప వృక్ష మొకటి కామధేను వుగలిపి
పరుల కిచ్చి నాది పరువు దీసి

*(You churned out the deadly poison from my stomach and sent it to Shiva. Eternally boon sanctioning Tree and Cow also collected from me is gifted to others without even my knowledge or consent. I feel insulted)*

సీసము

ఐరావతంబు నీయబ్బ సోత్తాయేమి
మెచ్చి మేషాండున కిచ్చినావు
పెనుశిలకంటెను పెద్దవై పోవుచు
కూర్మమై నావెన్ను కుమ్మి నావు
అమృత భాండమ్ము నునసురుల కీకుండ
సురల పక్షంబును జూపినావు
మోహంబు మోసంబు మోహిని రూపాస
తేటతెల్లము జేసి తెలిపినావు

*(The noble white elephant was presented to Indra who has goat testicles – he got as a curse from Sage Goutham for his deceiving Lady Ahalya of great chastity. Becoming a Tortoise of immense size you supported the Mandara mountain on my back. This*

తేటగీతి

నాకు క్రోధంబు దెప్పించి నావు నీవు
పాల నొసగను ధరణిలో ప్రాణు లకును
ఎత్తు మెన్నై నయపతార మేల నాకు
పాలు సమకూర్చు కొనుముపాపాలనడుమ

*(You enraged me. I offer no more milk to terrestrials. Get your milk from yourself in further incarnations)*

కందము

క్రోధించక విష్ణుండట
శోధించెనుమార్గమొకటి శోభనమనమున్
యాదవుడై బుట్టెనునిల
గోధూళికికెంపునిచ్చి క్రోధము జూపెన్

*(Vishnu serenely took incarnation as a pious cow boy the KRISHNA. Red bovine dust betrayed his anger)*

కందము

గోవులను పెంచెకోటిని
నావుల పాలిండ్లనిండ నధికపుక్షీరం
బవునట్లులేగ బడుచుల
నవ్యయమౌక్షీరవారి యవనికి తెచ్చెన్

*(Countless milch cows the pets of KRISHNA made a terrestrial ocean of milk)*

కందము

క్షత్రియ పుత్రిక రుక్మిణి
పత్రంబును బంపె హరికి పరిణయమాడన్
ఆత్రము దెలిసిన యాదవ
పాత్రుడు పెండ్లాడెరమణి బాలన్ లీలన్


**Grace Lazarus**

**( John L. Scott, Real Estate Agent)**

**New & Luxury Homes Marketing Specialist,**

**11040 Main Street, Suite 200,**

**Bellevue, WA 98004**

**www.GraceLazarus.com**



# జానపద గీతాలు

మల్లాది శ్రీ

**శి**వ శివ శంకర అనటమె గాని
ఏ పూజ సేయాలో ఎరుగము సామి
మంచికి చెడుకి తేడా ఏమి
నీ పేరు ఎపుడు మంసికే సామి ......... ॥శివ॥

ఏ రాయి సూసిన శివుడే సామి
ఏ ఎద్దు సూసిన నందే సామి ॥2॥
ఏ అమ్మ సూసిన గౌరమ్మే మాకు
ఏ మహిమ విన్న నీ లిలే మాకు ॥శివ॥

మంత్రము తంత్రము ఎరుగము సామి
నీ నామ జపమే సర్వము సామి ॥2॥
గుక్కెడు నీళ్లే నైవేద్యమయ్యా
నీ నెత్తిన పోత్తే అభిషేకమయ్యా ॥శివ॥

సుక్కాని లాంటిదే అందాల నా సుక్కా
సేత సిక్క వేమే అందాల నా సిలకా ॥సుక్కాని॥

బిగి బిగి రైక కట్టి ఎగబిగ కాసెదోపి
అలా అలా గట్టెంటా సెంగు సెంగు గెంతుతుంటే
నడుమొంపు సూసినాక సిలకా ....
మనసాగనన్నాదే ఏటిదే నీ కులుకా ॥సుక్కాని॥

తట్టనెత్తికెత్తుకొని పూలు కొప్పు నుంచుకొని
ఓర కంట నావంక సూత్తా ఎడుతోంటే
ఎడారిలో నీటి సుక్కే సిలకా ..
నిలబడనన్నాదే మనసింక నా వంక

**Kiddie Academy of Redmond,**
**Childcare Learning Center**
**23445 NE Novelty Hill Road, Redmond, WA 98053**
**http://kiddieacademy191.reachlocal.net/**



# హాయ్, హాలో

రవికిరణ్ తిమ్మిరెడ్డి

ఏవండీ, ఎలాగున్నారు?

హాయ్, హౌవ్ ఆర్యూ?

కైసా హూ భాయ్,

రొంబా నల్లా ఇరికియా,?

ఇంక ఎన్ని భాషలు ?

ఎన్ని పలకరింపులు ?

మాయమ్మ నాకు జన్మనిచింది

నా ఊరు నెల్లూరు నన్ను మాయమ్మలా చూసుకుంది

నా తల్లి న్యూయార్కు నాకు బతుకునిచ్చింది

అమ్మ ఎవరైనా, ఎక్కడైనా అమ్మే కదా?

ఏ బాష మాట్లాడినా, ఏ రంగులో వున్నా, అమ్మ, అమ్మే కదా

ఎప్పుడో ఎన్ని లక్షల వసంతాల క్రితమో

భాషతో సంబంధం లేదు

జాతితో సంబధం లేదు

రంగుతోనూ, కలంతోనూ

సంబంధం లేదు. అందరం ఆ తల్లి బిడ్డలమే

ఇన్ని దేశాల్లో ఇన్ని మతాల్లో

ఇన్ని రకాల భేదాల్లో మనం ఇంకా మనుషులమే కదా?

బీఫ్ తిన్నావో, బర్గర్ తిన్నావో, సాంబారు లాగిచ్చేవో

కొత్తావకాయ వేడి, వేడి అన్నంతో కంచాలకి కంచాలు లేపేసేవో

భాషతో, జాతితో, దేశంతో, రంగుతో, కులంతో మనం ఎంత వి
డిపోయినా

మనం ఇంకామనుషులమే కదా, మనమంతా ఒకటే కాదా?



# పద వినోదం

సుధ చదలవాడ

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | 3 | | 4 | 5 | | |
| | | | | 6 | | | | | |
| | | | | | | 7 | | | |
| | 8 | | 9 | 10 | 11 | | | | 12 |
| 13 | | | | 14 | | 15 | | 16 | |
| | | | 17 | | | 18 | 19 | | |
| 20 | | | 21 | | 22 | | 23 | 24 | |
| | | 25 | | | | | 26 | | 27 |
| | | 28 | | | 29 | | | | |

**అడ్డం :**

1. భాస కవి రచన స్వప్న
4. మన్మధుడు
6. పాండవ మధ్యముడు
7. గల్లంతైన పొట్టు
9. ఉగాది ప్రత్యేక వంటకం
13. న్యాయానికి వ్యతిరేకం
14. అందెల చప్పుడు
16. పేదరికం
18. మంచి నీళ్ళు
20. మొఘలాయి రాజ్యం
21. దేవేంద్రుని రథ సారథి
23. పిడి కత్తి
25. వైకుంఠం ద్వార పాలకులలో ఒకరు
26. చెదరిన పోపు
28. యుద్ధం
29. అటునుంచి అప్పుడప్పుడు.

**నిలువు :**

1. ఆది కవి - రాజమండ్రి వాస్తవ్యుడు కాదు
2. ముఖం
3. తలక్రిందులైన నాన్న చెల్లెలు
4. పెళ్లి
5. చెదరిన కొడుకు
8. గురజాడ అప్పారావు నవల
10. పిల్లల అల్లరి, సంపత్ నంది దర్శకత్వం లో సినిమా
11. తలక్రిందులైన తరగతి
12. ఉగాది పచ్చడి లో కాయ
15. మంగళ సూత్రం తారు మారైంది
17. నిలువు 1 రాసిన కావ్యం
19. జాజి పూల సువాసన
20. ప్రపంచము తిరగబడింది.
22. వ్రాయు
24. స్పృశించు (తిరగబడింది)
25. పుట్టుక
27. తెలుగు పేజీ

**Joe Banach, DPT, CSCS,**
**Redmond Ridge Physical Therapy,**
**22500 NE Marketplace Drive,**
**Suite 204 Redmond, WA 98053**
http://www.irgpt.com/physical-therapy-in-redmond.htm



# ఆరోజుల్లో....

కీ.శే. కొత్తపల్లి సుబ్రహ్మణ్యం

1957 మీరు నేను మనలోని చాలమంది ఆనాటికి పుట్టి ఉండక పోవచ్చు నవంబర్1న మన ఆంధ్రప్రదేశ రాష్ట్రం ఆవిర్భవించి ంది. ఆనాటి వరకు మన తెలుగు వారినిఉత్తర భారతదేశంలో "మదరాసి" అని సంభోదించేవారు. ఆంధ్రుడుతెలుగువాడు అ ని అది వేరొక భాష అని అక్కడివారికి తెలియదు ఆ రోజుల్లో. ఆ సందర్భంలో మా నాన్న గారయిన శ్రీ కొతపల్లి సుబ్రహ్మణ్యం గారు ఆల్ ఇండియా రేడియోలో, తెలుగు వార్తా విభాగంలో, వార్తలు చదివేవారు. ఆరోజుల్లో తెలుగు వార్తలు రోజుకి మూడు సార్లు ఢీల్లీ నుండి ప్రసారం అయ్యేవి. కనుక ఆయన వివాసం భారత దేశ రాజధాని ఢిల్లీ మహానగరం. అప్పటి తన అనుభవా లూ, పరిచయలూ - "నేనెరిగిన ప్రపంచం" శీర్షికన 1994లో ప్రజాదర్బార్ అనే పత్రికలో ప్రచురితమయ్యాయి. వాటిల్లో కొన్ని ఇక్కడ కూర్చబడ్డాయి. ఆరోజుల్లో తెలుగు ప్రముఖులు ఢిల్లీ సందర్శించటం ఇత్యాది అంశాలు వీటిలో పేర్కొని ఉన్నారు. ఈ నాడు మనము ఉద్యోగరీత్యా దేశాంతరం వస్తే ఆనాడు మా నాన్న గారు ఉత్తర భారతదేశానికి ఉద్యోగరీత్యా వెళ్ళినారు. ప్రాం తాలు వేరయినా, అనుభవాల సామ్యం ఉండవచ్చు చదివి చూడండి.



రాష్ట్రపతి భవనం అశోకహాలులో ఉపరాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్‌తో నాగేశ్వరరావు - రచయిత వున్న చిత్రం

"1956వ సంసత్సరమంతా వివిధ సాంస్కృతిక సాహిత కార్యక్రమాలతోసజావుగా సాగిపోయింది. వాటిలో ఒకటి నేటిమేటి నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావుతో పరిచ యం. శ్రీ నాగేశ్వరరావు, నార్త్ ఎవెన్యూలో ఒక తమిళ పార్లమెంటు సభ్యుని ఇంట్లో ఉంటూ, అక్కడ కేంటీన్‌కి వచ్చారు. నేను ఆయన్ని చూసి కేంటీన్‌కి వెళ్ళాను. కేంటీన్ లో నేను పరిచయం చేసుకుని మాటల సందర్భంలో అ న్నాను - మీకు ఆంద్రసంఘం తరపున సన్మానం చేయా లని వుంది. అని అడగ్గా సరేనన్నారు. నేను వెంటనే నార్త్ ఎవెన్యూలోని ఎం.పిల హాలులో కార్యక్రమం ఏర్పాటుచేసి సన్మానం పూర్తిచేశాం. అప్పటి నుంచి మా పరిచయం పె రుగుతూ రాగల సంవత్సరాలలో చాలా పటిష్టంగా రూపొ ందింది. అలా గే స్థానం నరశింహారావుగారు, శ్రీ ఈలపాట రఘురామయ్య లతో కూడా పరిచయం పటిష్టం కావడం, ఆతరువాత వస్తూ పోతూ ఉండటం, నా దగ్గర దిగటం మామూలై పోయింది. అలాగే జాతీయ కవి సమ్మేళనం జరిగిన ప్పుడు కీ.శే దేవులపల్లి కృష్ణ శాస్త్రి, కాటూరి వెంకటేశ్వరరావు, చల్లావజ్ఝల శివశంకరశాస్త్రి, ముని మాణిక్యం నరసింహారావు, పింగళి లక్ష్మీకాంతం మొదలైన సాహితీ వేత్తలతో పరిచయాలు జరిగాయి. ఆంధ్ర సంఘం తరపున మొదటిసారిగా కాన్‌స్టిట్యూషన్ హౌస్‌లో శ్రీమతి యామినీ కృష్ణమూర్తి నాట్య ప్రదర్శన ఏర్పాటుచేశాం. ఇప్పటి శ్రీమతి ఉమా రామారావు, శ్రీమతి సుమతీ కౌశల్ ఇద్దరూ - విద్యార్థులు ఆ ఉత్సవాలకు వచ్చారు. మా యిల్లు దగ్గర్లో వుండటం వల్ల రిహార్సల్స్ మాయింట్లో జరిగేవి. ఆంధ్రవిశ్వ విద్యాలయంలో చదివి, ఢిల్లీలోఎం.ఎ సోషల్ వెల్ఫేర్ కోర్స్ చదవ టానికి శ్రీమతి భానుమతి అనే అమ్మాయి వచ్చింది. ఆంధ్రసంఘం కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేది.ఇదిలా వుండగా 1956 నవంబరులో ఆంధ్రప్రదేశ్ అవతరించిన సందర్భంగా, హైదరాబాద్ హౌస్ లో బ్రహ్మాండమైన విందు ఏర్పాటు చేశారు. గోంగూర పచ్చడి, అరటి ఆకులూ, ఆవ కాయ - యినన్నీ గుంటూరు నుంచి బెజవాడ నుంచీ వచ్చాయి. హైదరాబాద్ హౌస్ అంటే ఇప్పుడున్న ఆంధ్రప్రదేశ్ భవనం పక్కది. నైజామ్ గారి భవంతి! పెద్ద పెద్ద విదేశీ ప్రముఖులు వచ్చినప్పుడు అక్కడ విందులు ఇచ్చేవారు. అలా వచ్చిన వారిలో మార్షల్ టిటో, యీజిప్టు అధ్యక్షులు శ్రీ నాజర్ కూడా వున్నారు. పైడి లక్ష్మ య్యగా రూ, షేక్ గాలిబ్ అనంతశయనం అయ్యంగార్, బచ్చు జగన్నాథ దాసు గారు మదలైన ప్రముఖులంతా వచ్చరు. నాకు శ్రీ నాగేశ్వరరావు గారితో పరిచయం అయ్యాక సినిమాలు తెప్పించి, ఢిల్లీ ఆంధ్రులకోసం ప్రదర్శించేవాళ్ళం. ఉదయం పూట ఈ సి నిమాలు వేసే వాళ్ళం. ఆరోజుల్లో కన్నాట్ ప్లేస్‌లో దక్షిణాది వారికి రెండు హోటళ్ళు ఉండేవి. వచ్చిన కరపత్రాలను ఈ రెండు హోటళ్ల దగ్గరా ఉంచేవాళ్ళం. అప్పుడు కొత్తగా జాతీయ ఫిల్ము అవార్డులు ప్రారంభించటంతో ప్రతి సంవత్సరం, ఏదో ఒక తె లుగు చిత్రానికి అవార్డు రావటం, మన తెలుగు సినీనటులు రావటం జరుగుతూవుండేది.

# Apna Bazar

Fresh Produce • Groceries • Chaat • Movies

Spacious Shopping / Friendly Service.
Convenient locations in Bellevue & Bothell. Ample parking space.



Large selection of Spices,
Fresh Vegetables, Frozen Products, Everyday Snack's & more.

**BELLEVUE**
2245, 148th Ave. NE, Bellevue, WA - 98007
Phone : 425 644 6887,
Email : apnabazarbellevue@hotmail.com

**BOTHELL**
( Chaat Available in only Bothell Store)
20710, Bothell Everett Highway,
Bothell, WA - 98012 Phone : 425 485 9900
Email : apnabazarbothell@live.com

**SAMMAMISH**
516, 228th Ave NE,
Sammamish, WA- 98074,Phone : 425 868 0900
Email : apnabazarsammamish@live.com

Come visit us - We hope you enjoy the experience.


నమ్మిన బంటుకి, అవార్డు వచ్చింది, సినిమా నిర్మాత శ్రీ యార్లగడ్డ వెంకన్న చౌదరిగారు, దర్శకులు శ్రీ ఆదుర్తి సుబ్బారావు, ఈయన మాకు బంధువు ఆ కారణంగానూ, శ్రీ అక్కినేని నాగేశ్వర్రావు కథా నాయకుడు కావటం

మూలానా నేను వాళ్ళతో గడపవలసి వచ్చింది. మరోసారి పి.ఎ.పి. వారు తీసిన భార్యాభర్తల సినిమాకు అవా ర్డు వచ్చింది. దాని నిర్మాత శ్రీ అనుమోలు వెంకట సుబ్బారావు, దర్శకుడు శ్రీ ప్రత్యగాత్మ నటీనటులు శ్రీ అ క్కినేని నాగేశ్వర్రావు కృష్ణకుమారి, వారికి తగిన వసతి సౌకర్యాలూ అవీ ఏర్పాటు చేయటం నాపని. శ్రీ నాగేశ్వ ర్రావు వుగారు నటించిన 'కాళిదాసు సినీమాకి అవార్డు వచ్చినప్పుడు ఆయనదాన్ని రాష్ట్రపతి భవనంలో ప్రదర్శించాలన్న ఆకాంక్ష వ్యక్తం చేశారు. రాష్ట్రపతి భవనంలో మే 2 తేదీ 1957 లో ''మహాకవి కాళిదాసు'' సినిమా వేయటం జరిగింది. దీనికి రాష్ట్రపతి డా. రాజేంద్రప్రసాద్ కూడా వచ్చారు లోక్‌సభ పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్, రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, శ్రీమతి తారకేశ్వరి సిన్హా, ఉపరాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్, వార్తావిభాగం తాత్కాలిక డైరెక్టర్ వి.బి. ప్రసాద్ యితర అతిథులు వచ్చారు. ఆ తరువాత ఈ విషయాన్ని రేడియోలో ప్రసారం చేయించాము. అంతవరకూ, యిలా ఒక హీరో గురించి రేడియోలో చెప్పడం అదే మొదటిసారి."


**Nityananda Vedic Temple Seattle**

2877, 152nd Ave NE, Bldg #13,

Redmond, WA 98052

Tel# 425-749-7073

http://vedictempleseattle.org/

# ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయులు

మనోహర్ రెడ్డి వంటేరు

ఇతరమతాల బారినుండి హిందూ మత సంరక్షణకు కన్యాకుమారి నుండి కటకము వరకు రాయలసీమలో తెలుగుజాతి వీరులను నిల్పిన విజయనగర సామ్రాజ్యపు పట్టుకొమ్మలు కంచి, చంద్రగిరి, పెనుగొండ, గుత్తి, రామదుర్గము, పంపానగర విజయనగరము. "కంచి" ఐక్యమత్య విధానంతో శివకంచి విష్ణు కంచి వేగవతతీ నదీ తీరాన నిల్పిన పుణ్య భూమి.

శ్రీ కృష్ణదేవరాయలు తాత ఈశ్వరరాయలు తండ్రి, నరసరాయలు తిమ్మరుసు గోవింద రాజులు చంద్రగిరిలో జన్మించారు. శ్రీ కృష్ణ దేవరాయలు జన్మస్థానము పెనుకొండ, అన్ని విద్యలూ పెనుకొండ, చంద్రగిరి, విజయనగరాలలో అభ్యసించారు.

శ్రీ కృష్ణదేవరాయలు, తిమ్మరుసు పూర్వీకులు తెలుగుగడ్డలో పుట్టి తెలుగుతల్లి పాలు తాగిన వీరులు. తిమ్మరుసు తండ్రి రాచి రాజు, తాత వేమరాజు, వీరు కొండవీడు ఉదయగిరి సామంతరాజు. బహమనీసుల్తాన్లు గజపతులు తాత్రాజును హతమార్చినందువలన తిమ్మరుసు తండ్రి రాచిరాజు 1460 లో చంద్రగిరి చేరారు. అందుకే తిమ్మరుసు పగపట్టిన కొండవీటి సింహం. గజపతులతో సంవత్సరాలు యుద్ధం జరిపి పగతీర్చుకొన్నాడు. శ్రీ కృష్ణదేవరాయల అంత్య దశలో కుట్రలు పన్నారు. కాని తిమ్మరుసు శ్రీ కృష్ణదేవరాయల అనుబంధము విడదీయరానిది. వారు చివరి వరకూ ఆత్మీయులే శ్రీ కృష్ణదేవరాయలకు తిమ్మరుసు 67 సంవత్సరముల వయస్సులో సాధారణ మరణము సంభవించినది. (వసుంధరా పిప్లెట్ ప్రాన్స్ విజయనగర్ నేషన్ బుక్ ట్రస్ట్)

వరాహపురాణములో తెలుగు ఆది జంటకవులు ఘంటసింగయ్య నంది మల్లయ్య శ్రీ కృష్ణ దేవరాయల పూర్వీకులు కంచి అరణి దగ్గర దేవకీపుర దుర్గాధీశులు అని వివరించారు. ఆనాటికి ఈనాటికి కంచి పరిసర ప్రాంతాలలో తెలుగు మాతృభాషగా గల బ్రహ్మణులు వైశ్యకాపు బలిజలు చేనేత వర్గాలు బహీలనవర్గాలు దళితులు, ముస్లిములు ఎక్కువగా యున్నారు. ఆనాటి రాయలకొలువులో రాజకీయ ప్రాబల్యము వీరిదే.

తిమ్మరాజు శ్రీకృష్ణ దేవరాయల ముత్తాత, భార్య దేవకి పేరున కంచి దగ్గర దేవకీపురము నిర్మించారు. తిమ్మరాజు కుమారుడు ఈశ్వరాయలు భార్య బుక్కాంబ. కీ॥శే॥ 1456 సంవత్సరము నాటికే ఈశ్వరరాయలు విజయనగర రాజప్రతినిధిగా సాళ్వనరసింహరాయలు సేనాధిపతిగా చంద్రగిరి నారాయణ వనములో ఉన్నారు. ఈశ్వరరాయలు సాళ్వనరసింహరాయలు కుడి భుజంగా కన్నడ ప్రాంతాలైన ఉమ్మత్తూరు, శ్రీరంగపట్నము పశ్చిమ తెలుగు ప్రాంతాలు జయించారు. 1481 మార్చినెలలో బహమనీ సుల్తాన్ మమ్మద్ షాకంచి దేవాలయము దొపిడీ సొమ్మును కందుకూరు వద్ద అడ్డగించిసొమ్ముతో సహ శిబిరము దోచుకొన్నాడు. శ్రీ కృష్ణ దేవరాయల తండ్రి నరసరాయలు సాళ్వనరసింహరాయల సేనాధిపతిగా బహమనీ సైన్యాధ్యకుడు ఆదిఖాన్ ఫకాషి ఉల్మల్కును పెనుకొండ వద్ద ఒడించాడు.

చివరి సంగమరాజు ప్రౌడదేవరాయలు బహలానుడు. ఈ సమయంలో నరసరాయలు పెనుకొండ నుండి సైన్యము సమీకరించుకొని విజయనగరము ప్రవేశించాడు. విజయనగరము అవలీలగా స్వాధీనమైనది. సాళ్వనరసింహ రాజు సింహసనము అధిష్టించాడు

శ్రీకృష్ణ దేవరాయల తాత ఈశ్వరరాయలు, తండ్రి నరసరాయలు యిరువురూ సాళ్వనరసింగరాయలు వద్ద చంద్రగిరి నారాయణవసములో సేనాధిపతులు, కార్యకర్తలు విశ్వాసపాత్రులుగా వున్నారు. చంద్రగిరి నారాయణ వనములో జన్మించిన నరసరాయలు చంద్రగిరి, పెనుకొండ, గుత్తి ప్రాంత విజయనగర రాజప్రతినిధిగా ఎక్కువ కాలమున్నాడు.

ఈ కాలములో తిమ్మరుసు చంద్రగిరి నారాయణవనంలో ఉంటూ తమ్ముడు గోవిందరాజులు నరసరాయలు పెనుకొండ యందు ఎక్కువ కాలము ( 1485 నుండి 1490) ఉండేవిధంగా ప్రయత్నించారు. ఈ సమయములో 1489 లో శ్రీకృష్ణ దేవరాయలు సాగివంశపు రాజకుమారి నాగులాదేవికి పెనుకొండ యందు జన్మించినాడు.

తిప్పాజీ నాగలాదేవ్యో ఃకౌసల్య సుమిత్రాయో వీరనరసింహ రాయల శాసనము ప్రకారము నాగులాదేవి నరసరాయకుని కుల వధుపని దేలుచున్నది (డా. నేలటూరి వెంకటరమణయ్య) శ్రీకృష్ణ దేవరాయల తల్లి సాగివంశపు రాజకుమారి అని శ్రీ రాజాదాట్ల వేంకట సిరహాద్రి జగపతిరాజు సమర్పించిన తామ్రశాసనము వివరించింది. విజయనగర చరిత్ర? నూతలపాటి పేరరాజు) శ్రీ కృష్ణదేవరాయులు జన్మస్థానము చంద్రగిరి నారాయణవనము అనడానికి తక్కువ ఆధారాలు వున్నాయి. అచ్యుత దేవరాయలు, శ్రీరంగరాయలు జన్మస్థానాలు పెనుకొండ పెనుకొండ సమీపాస స్మార్తసమశ్వయ శివకేశవుల దేవాలయాలు? ప్రాకారాలు గల చోళ సముద్రం లేపాక్షి శిల్ప, చిత్ర, సంగీత, నాట్య కళల విశిష్ఠ దేవాలయము విరుపన్న నాయకుని సోదరుడు విరుపన్న చేత అచ్యుత దేవరాయలు నిర్మింపజేశాడు. అచ్చుతాపురము తల్లి ఓ బుళాపురము తమ్ముడు శ్రీరంగనాయకులు పేరున ఉక్కడం శ్రీరంగాపురం నిర్మించారు. శ్రీకృష్ణ దేవరాయలు యింటి పేరు సంపెటవారు అని పెద్దన వల్ల తెలుస్తోంది పెద్దన గారి చాటువు సంపెట నరపాల సార్వభౌముడు. రాయరావుతుగండ రాచయేనుగు వచ్చి సింహాద్రి జయశిల యార్లకోట గోరాడు నాడు సంపెట నరపాల సార్వభౌముడు, జేర్చునాడు.

సరస్వతీపుత్ర పుట్టపర్తి నారాయణా చార్యులు 9 మా పెనుకొండ గ్రంథము 7 పేజీ నెం.999

అల్లసాని పెద్దన మనుచరిత్రలో చంద్రవంశపు యయాతి రాజు కుమారుడు తుర్వసుని కీర్తి, స్ఫూర్తి వలన రాజవంశము పేరు తుళువాన్వయ మైయ్యిందని (పద్యము 21-22 యందు) వివరించారు. తెలుగు వ్యాకరణం ప్రకారము రళగా వ్యవహరింపబడి తుర్వసులు 9 తుళువసులుగా మారింది?. కర్ణాటకము భాషాపదము కాదు. విశాల దక్షిణాపథములో ఒక భాగం. ఒక రాగం. ఒక కర్నాటక సంగీతం. విజయనగర సామ్రాజ్యము దక్షిణాపథ సామ్రాజ్యము. కన్యాకుమారి నుండి కటకము వరకు గల రాయల సామ్రాజ్యము రాయలసీమ. విజయనగరము పంపానగరమని అనాది నుండీ పేరుగల తెలుగు తల్లి పార్వతీ పరమేశ్వరుల పుణ్యస్థలము. తెలుగువారు ఆదిశివగణము, నాగుల, యక్షుల ప్రతిబింబాలు అందరూ నేడు చాళుక్యుల ప్రాంతము హిరణ్యరాష్ట్రమని అంగీకరిస్తున్నారు. చాళుక్య నందరాజు వారసుడు విజయద్వజుడు క్రీ॥శ॥ 1150 లో విజయనగరము నిర్మించినారు. ఆ పుణ్యఫలము చేత చాళుక్యుల వారసుడు ఆరవీటి సోమదేవ రాజు కుంజరకోన (ఆనెగొంది) లో మాలిక్ నెబిని ఓడించాడు (క్రీ॥శ॥ 1334). ఆనెగొందిని స్వాధీనం చేసుకొన్నాడు. ఆర్వీటి పిన్నమరాజు రాఘవుడు కంపిలి రాయలను ఓడించారు. అనాడే తెలుగు తేజము కాకతీయుల రాజ్యం శంఖం పూరించి ''తేషాం శిరోభూషణమేవ దేశ త్రిలింగ నామా జగదేక సీమా'' అని తెలుగువారి యందు ఏకతా భావం కలిగించారు. విశాల విజయనగర సామ్రాజ్యానికి తెలుగు రాజులు పునాదులు వేశారు. ముస్లిములు ఆనాడే విభజించి పాలించే విధానాలు ప్రారంభించారు. హరిహరరాయలు బుక్కరాయలు తెలుగువారు. కాకతీయల బంధువులు. విధివశాన ముస్లిము రాజుల చేతిలో బంధిలైనారు. ముస్లిము సుల్తాన్ పంటపండింది. ముస్లింల సైన్య సహకారంతో ఆనెగొంది కంపిలి ప్రాంతాల స్వాధీనానికి సహకరించినారు ప్రారంభంలో హరిహరరాయలు బుక్కరాయలు ఆరవీటిని వారిని, వీరబల్లాలుని ఎదురించలేక గుత్తి పెనుకొండ ప్రాంతాలలో మొదట స్థావరాలు ఏర్పరచుకొని క్రమంగా ఆనెగొందిని స్వాధీనపరచు కొన్నారు కావున విజయనగర స్థాపనకు ఆదిస్థానం తెలుగు నేల. స్మార్తసమన్వయ బ్రాహ్మణ మత విద్యారణ్య స్వామి అండదండలతో విజయనగర సామ్రాజ్యము అభివృద్ధి చెందింది. విద్యారణ్యస్వామి వారు తెలుగువారు. ఆనాటికి, ఈనాటికి విజయనగర సామ్రాజ్యము తెలుగువారి సామ్రాజ్యము. సందేహం లేదు. డాక్టర్ నెలటూరి వెంకటరమణయ్య. శ్రీకృష్ణదేవారాయలు శ్రీవేంకటేశ్వరుని నిరంతర భక్తుడు. తిరుమలాంబ చిన్నాదేవి విగ్రహాలు తిరుమల శ్రీవేంకటేశ్వరుని ఆలయ ప్రాంగణంలో ఆనాడు కొలువు తీరి ఉండేవి. మరి ఈ నాడో ? చివరికి మిగిలేది శ్రీకృష్ణదేవరాయల అమరగాథ తెలుగు వారి అందరి గాథ. చిటికెన వేలు కొనగోటితో దక్షణాపథము సంరక్షించిన తిమ్మరుసు తమ్ముడు గోవిందరాజు స్మజృతి చిహ్నాలు పెనుకొండలో నిదిరిస్తున్నవి. ఆ స్మజృతి చిహ్నాలను శ్రీకృష్ణదేవరాయలు రాయలసీమ రాజసం, తేజంతో ఉట్టి పడేలా నిర్మించారు. ఆనాడుబానిసలం తిమ్మరుసు వర్ధంతి ఉత్సవాలు సమాధుల వద్ద జరుపలేదు.

**Ruchi Indian Restaurant, 1360 156th Ave NE**

**Bellevue, WA 98007. www.ruchiindianrestaurant.com**



# మా ఊరి వంట

## కొబ్బరి లడ్డు - ''స్వర్ణ చిలకల''

కావలసిన పదార్థాలు:-

100 గ్రా జీడిపప్పు, 3 స్పూన్లు నెయ్యి, 3/4 కప్పు రవ్వ, 4 కప్పులు తురిమి న పచ్చి కొబ్బరి, 1 కప్పు పంచదార

**తయారు చేయువిధానము : 20ని॥**

బాణలిలో నెయ్యి పోసి జీడిపప్పు దోరగా వేగే వరకు వేయించాలి. అదే బాణలిలో రవ్వ వేసి 5 నిమిషాలు పచ్చివాసన పోయేవ రకు వేయించాలి. దానిలోనే తురిమిన కొబ్బరి కూడా వేసి మరోక 5ని మిషాలు మేయించాలి తరువాత అదే బాణలిలో చక్కెర కూడావేసి 2 నిమిషాలు వేయించి పొయ్యి ఆపాలి. గోరు వెచ్చగా ఉన్నప్పుడే కావలసిన ప్రమాణం లో లడ్డూలు కట్టాలి.

## రవ్వగారెలు - ''లక్ష్మి జెట్టి''

**కావలసిన పదార్థాలు** : ఉప్మారవ్వ - 1 కప్పు, ఉల్లిపాయలు - పెద్దది ఒక్కటి (చిన్న చిన్న ముక్కలుగా చేసుకోవాలి), పచ్చిమిర్చి - 4 చిన్నవి (నూరుకోవాలి), అల్లం చిన్నముక్క(చిన్న చిన్న ముక్కలుగా చేసుకోవాలి), జీలకర్ర - 1 స్పూను, ఉప్పు - తగినంత, పెరుగు - 1 కప్పు, కొత్తిమీర - 1 కట్ట (చిన్నచిన్నగా తరుగు కోవాలి)

**తయారు చేయు విధానం** :

ఒక పెద్ద గిన్నె తీసుకుని రవ్వ, ఉల్లిపాయ, పచ్చిమిర్చి, అల్లం, జీలకర్ర, ఉప్పు, పెరుగు, కొత్తిమీర అన్ని కలపాలి. గారె పిండి లాగ మొత్తగా కలపాలి (పిండి గట్టిగా కలప కూడదు) పెరుగు తక్కువైతే ఇంకా పెరుగు గాని, నీళ్ళు కాని కలుపు కోవాలి. ఒ క 20ని॥ పక్కన వదలేసి తరువాత నూనెలో బాగా వేయించు కుంటే, కరకర లాడేరవ్వ గారెలు రెడీ, ఈ వంటకు చాల తక్కు వ నూనె పడుతుంది.

## మామిడి కాయ పచ్చడి - ''మహతి''

**కావలసిన పదార్థాలు** : పచ్చిపుల్లని మామిడి కాయ (ఆకు పచ్చనిది) - 1, జీలకర్ర - 1/2 టి స్పూను, మెంతి పిండి - 1/2 టి స్పూను, కరివేపాకు - 2 రెమ్మలు, వెల్లుల్లి - 4, ఇంగువ - తగినంత, ఆవపిండి - 1 1/2 టేబుల్ స్పూను, ఆవాలు - 1/2 టి స్పూను, నూనె - 1/2 కప్పు, ఎండు మిర్చి - 3, కారం - 1 1/2 టేబుల్ స్పూను, పసుపు - తగినంత

**తయారు చేయు విధానం :**

మామిడి కాయ ను శుభ్రంగా కడిగి తడి లేకుండా తుడవాలి. మామిడి కాయ ను చిన్న, చిన్న ముక్కలుగా తురిమి ఒక పక్క న పెట్టాలి. ఒక గిన్నె తీసుకుని అందులో కారం, ఆవపిండి, మెంతిపిండి పసుపు, ఉప్పు బాగా కలపాలి. దీనిని కూడ పక్కన పె ట్టా. పాన్‌లో నూనెవేసి, పొయ్యిమీదపెట్టి వేడి చెయ్యాలి. దీనిలో ఆవాలు, జీలకర్ర, ఎండుమిర్చి, ఇంగువ, వెల్లుల్లి వెయ్యాలి, ఇది లేత బంగారు రంగు వచ్చేవరకు వేయించి, పొయ్యి ఆపాలి. దినికి కరివే పాకు కలిపి చల్ల బడేవరకు ఒక పక్క న పెట్టాలి. తరువాత దీనిలో ఇందాక పక్కన పెట్టిన పిండిని ఈ పాన్‌లో వేసి కలపాలి. ఇప్పుడు మామిడి కాయ ముక్కలు కూడ వేసి బాగా కలపండి. పచ్చి మామిడి కాయ పచ్చడి తిన డానికి తయారు! రుచి చూడండి ఇంక ! ఆలస్యమెందుకు?

---


**Jaya Foods (Phone:425-898-8289)**

**Homemade Fresh Authentic Food**
**Veg and Non-veg delicacies**
**Weekly or Party Catering orders, Fresh Sweets and Snacks,**
**Biryani and Chinese dishes Email** jayakulkarni@live.com






# 2013 రాశిఫలాలు

దైవజ్ఞ శ్రీ తంగిరాల ప్రభాకర పూర్ణయ్య సిద్ధాంతి (91-8819-237064)



## మేషరాశి

**ఆదాయం -11 వ్యయం -2 రాజపూజ్యం - 5 అవమానం -4**

ఈ రాశివారికి గురుబలం బాగున్నది. మే వరకు కీర్తి ప్రతిష్ఠలు, వాక్పటిమ, సర్వజనామోద యోగ్యముగా కలుగుచూ ఉండును. సంతానము యొక్క అభివృద్ధి గూర్చి యోచిస్తారు. మే 31 నుండి శారీరక నిస్సత్తువ, నరముల బలహీనత, కుటుంబ తగాదాలు, ఔషధ సేవనము, తప్పనిసరి ప్రయాణములు, క్షేత్ర దర్శనములు కలుగు చుండును. స్త్రీ మూలక వివాదాలు, వ్యాపార భాగస్వాముల యందు అయిష్టత కలుగుచుండును. గృహ నిర్మాణములు, శుభకార్యములు వాయిదా వేయుట మేలు. కాంట్రాక్టర్లకు, ఎలక్ట్రికల్, గృహోపకరణ వ్యాపారులకు విశేష లాభములు. విద్యార్థులు అధిక శ్రద్ధాసక్తులు కలిగి వున్నంతనే సఫలం కాగలరు. అకౌంటెంట్లు, ఇంజనీరింగ్ రంగాల వారికి స్వల్ప వృద్ధి. స్త్రీలకు గతము కంటే విషయాసక్తి, ఉద్యోగావకాశములు అధికము కాగలవు. శుభకార్యములు, గృహ నిర్మాణములు వాయిదా వేయుట సర్వదా శ్రేయస్కరము. స్త్రీలు ముత్యము ధరించి, శుక్ర, శనివార నియమములు, అంజనేయ స్తోత్రములు, లక్ష్మీ చంద్రశేఖర స్తోత్రములు చేయుట వలన గృహము నందు శాంతి, సౌభాగ్యములు కలుగును.



## వృషభరాశి

**ఆదాయం - 5 వ్యయం -5 రాజపూజ్యం - 14 అవమానం -4**

మే 31 నుండి ద్వితీయ గురుని సంచార ప్రభావముచే ఆరోగ్యము, ముఖవర్చస్సు, కీర్తి, గౌరవములు, ధనలాభము, కుటుంబ సౌఖ్యం, పట్టుదలతో, శ్రమతో కార్యలాభం కలుగును, శని, రాహు ప్రభావముచే వైద్య అవసరం, ప్రయాణ సౌఖ్యము, కేతు ప్రభావముచే మానసిక చంచలత్వము, నేత్రభాధ, పరులచే అసూయ, విఘ్నములు ఉన్ననూ కార్యసిద్ధి కలుగుచుండును. విద్యార్థులకు ఉన్నత విద్యా, ఉద్యోగ, ప్రయాణ లాభములు, శుభకార్యములు, భూ గృహ నిర్మాణములు ఫలించును.

పరులచే నష్టం సూచించుటచే దోష నివారణకు దుర్గ, ఆంజనేయ స్తోత్ర, జప, హోమములు ఆచరించుటచే మేలు. స్త్రీలకు కుటుంబము నందు అవగాహన కలిగి, విద్యా ఉద్యోగముల యందు అవరోధములు తొలగి, ఉన్నతి లభించును. సంతానప్రాప్తి, స్థిర యోగములు, తద్వారా కుటుంబము నందు శాంతి కలుగును. శుభకార్యములు, గృహ నిర్మాణాది శుభ యోగములు. గతము నందు ఉన్న అపరిష్కృత మైన వ్యవహారములు పరిష్కృతము కాగలవు. వీరు గురు, శుక్రవార నియమములు, కుజ, గురు, కేతు జపములు, లక్ష్మీ మహావిష్ణు, దుర్గా పారాయణములు అచరించుట మేలు.



## మిదునరాశి

**ఆదాయం -8 వ్యయం - 11 రాజపూజ్యం - 1 అవమానం -7**

సంవత్సర ప్రారంభమున శుభకార్యముల నిర్వహణ, బంధుమిత్ర సందర్శనములు ఆరోగ్యము లెక్కించకుండుట, నరములు బలహీనత, స్థిరాస్తి మార్పులు, చేర్పులు. మే 31 నుండి జన్మగురుని సంచార ప్రభావముచే వాహన ప్రమాదములు, బహు ఒడిదుడుకులు, కంగారు మాటలు, అకాల ప్రయాణాలు, దురాలోచనలు చేయుట, ఔషధ సేవనము, సంతతి గురించి ఆత్రుత పడుతూంటారు. పశ్చిమదిశ ప్రయాణాలు, తరచూ దైవకార్యా చరణ సిద్ధి కలుగుచూ ఉండును. ప్రయాణములు విరమించుట మేలు. భారీ పెట్టుబడులు కంటే స్వల్ప పెట్టుబడులు ఫలిస్తాయి. తరచూ బంధుమిత్రుల కలయికలు, మాటపట్టింపులు, సన్మిత్రులతో ఆకస్మిక వైరములు, మనస్తాపములు కలిగిస్తాయి. సంపూర్ణ నవగ్రహ మహా మృత్యుంజయ, జపాభిషేక దానములు, గురు, శనివార నియమములు, నిత్యమూ శివదర్శనము, సుందరకాండ పారాయణము చేయుట వలన శుభకార్య సిద్ధి.



## కర్కాటక రాశి

**ఆదాయం -2 వ్యయం -11 రాజపూజ్యం - 4 అవమానం -7**

విఖ్యాతి నొందుచూ పలు రంగముల వారు విశేష ప్రతిభతో ముందుకు సాగు చుందురు. ధన వ్యయమును లెక్కించరు. అత్యధిక శ్రమతో వృత్తి నిర్వహణ. క్షణము తీరిక లేక నిరంతర శ్రమ కలిగి ఉంటారు. శారీరక అలసట, త్రిప్పట, ఔషధ సేవనము, నరముల నిస్సత్తువ, అధికము. వీరు సుకుమారులు, భోగలాలసులు అయిననూ కీర్తి ప్రతిష్ఠలు, కార్యసిద్ధి పొందుదురు. శుభకార్యములు, క్రతువులు, గృహ నిర్మాణములకు ప్రారంభమున అంతరాయము కలుగుచున్ననూ నిర్విఘ్నముగా పూర్తి చేయుదురు నవంబరు తర్వాత కుజ, శుక్ర సంచారములు దోషంగా ఉండుటచే ఉద్యోగ, వ్యాపారము లందు. కుటుంబ పరిస్థితుల యందు శ్రద్ధ వహించి, మేల్కొని తగు శ్రద్ధ, జప శాంతులు ఆచరించుట, మౌనము వహించుట, ఎంతయినా అవసరం.

విద్యార్థులు బద్ధకం తగ్గించవలెను. దూర ప్రయాణములు అనుకూలించవు. భూ, గృహముల యందు మార్పులు, చేర్పులు, యాంత్రిక అనివార్యములు. వాహన మార్పులు కూడా కలుగును.శుభకార్యముల వలన ధనవ్యయము. అర్థికభారము ఒకింత ఒత్తిడి కలిగించిననూ ఋణములు చేయవలసి వచ్చిననూ, శ్రమచే ముందుకు సాగుతారు. అర్ధాష్టమ శని సంచార ప్రభావము చే శారీరకముగా అలసట, అనారోగ్యము సూచితములు సంపూర్ణ నవగ్రహ జపములు, సుందరకాండ పారాయణలు, రుద్రాభి షేకములు ఆచరించుట, శని, గురువార నియమములచే శుభకార్య సిద్ధి.



**సింహరాశి**

**ఆదాయం - 5 వ్యయం -5 రాజపూజ్యం - 7 అవమానం -7**

మొత్తం మీద పరిశీలించగా చాలా విశేషంగా, యోగదాయకంగా, పురోభివృద్ధిగా, ఆరోగ్యవంతంగా ఉంటుందని చెప్పవచ్చు. గతమందలి సమస్యలు పరిష్కరింపబడుట, అర్థిక లావాదేవీలు అనుకూలించుట, సాంకేతిక, విద్యా, వైజ్ఞానిక,వృత్తి వ్యాపారుల యందు నైపుణ్యత, నూతన వ్యవహారములు పురోభివృద్ధి. అనుకూల ప్రయాణములు, త్రిప్పట, ఆరోగ్య అలసట అధికంగా ఉంటుంది. విద్యార్థులు పురోభివృద్ధితో ముందడుగు వేస్తారు. ఇంజనీర్లు, సినీ, నట, కళాకారులు అభివృద్ధి నొందుచున్ననూ, ఇతరుల యొక్క పోరు అధికముగా ఉంటుంది. గతము నందు నిలచిన శుభకార్యములు, యితర వ్యవహారములలో ఈ సంవత్సరం కదలిక కలుగును స్థలములు, ఇళ్ళు, పొలములు మొదలగు స్థిరాస్థి కొనుగోలు వ్యవహారాలు నిలబాటుగా ఉన్ననూ లాభిస్తాయి. నిరుద్యోగులకు ఉద్యోగ లాభము కలుగుననుటలో సందేహము లేదు. ఈ రాశివారు గురు, కేతు కుజ, శుక్ర జపములు గణేశ, విష్ణు సహస్ర స్తోత్ర పఠనములు, మంగళ, శుక్రవార నియమములు ఆచరించుట వలన అన్ని రంగములందు పురోభివృద్ధి.



**కన్యారాశి**

**ఆదాయం - 8 వ్యయం - 11 రాజపూజ్యం - 3 అవమానం -3**

మొత్తం మీద పరిశీలించగా శని, రాహు, కేతువులు అతి సామాన్య, మిశ్రమ ఫలితములు ఇచ్చుచూ బద్ధకము, అనవసర, అధిక ప్రసంగాలు, వృధా ప్రయాణములు, నేత్రబాధలు, శారీరక బాధలు, చికిత్సలు కలిగిస్తారు. రాబడి బాగున్ననూ ఆదాయానికి మించిన ఖర్చులు. దుస్స్వభావ మానసిక పరిస్థితి కలవారలై కుటుంబమున చిన్నచిన్న వివాదములు పొందుచూ, భవిష్యత్తుకు బాటలు వేయుట, మాటలతో సంతోష పడుచూ ఉందురు. యజ్ఞ, యాగ, తీర్థయాత్ర శుభకార్య,
భూగృహ నిర్వహణలు విద్యార్థులకు గతము కంటే మేలు. అనూహ్యమైన, అనవసరమైన ఖర్చులు అర్థిక వికాసమునకు ప్రతిబంధకములుగా ఉంటాయి. అనూహ్య కలహములు కూడా చోటు చేసుకొంటాయి. అందరినీ నమ్మి మోసపోయే అవకాశాలు ఉన్నాయి. వ్యాపార స్థలముల యందు, ఇంటికి గట్టి బందోబస్తు అవసరం. చోర భయం కలదు. స్త్రీలు సుబ్రహ్మణ్య, గణపతి , చండీ, దుర్గా స్తోత్ర పారాయణలు, గురు, శుక్ర వార నియమములు ఆచరించుట వలన మనశ్శాంతి, శుభకార్య నిర్వహణ, కుటుంబ వృద్ధి.



**తులారాశి**

**ఆదాయం - 5 వ్యయం -14 రాజపూజ్యం - 6 అవమానం -3**

గురుడు మే 31 నుండి భాగ్యరాశి యందు సంచారముచే స్వ కులాచార ప్రవర్తన, ధర్మ కార్యాచరణ, ఆరోగ్య సిద్ధి. వంశ పూర్వీకులు కలయిక, కుటుంబ వృద్ధి నూతన స్నేహ లాభములు, విద్యా ఉద్యోయగ లాభములు కలిగించును. శని పాత కొత్త కలయికలు మార్పులు, చేర్పులూ కలిగించును రాహు, కేతు ప్రభావముచే అనుమానాలు, ఎలర్జీలు అకాల ప్రయాణాలు అనిద్ర, అకాల భోజనములు, ఛాదస్తము, ఇంటా బయటా సమస్యలు, వాహన, చోర మోసత్వాది ఈతిబాధలు కలుగుచుండును. నవంబరు తరువాత శస్త్ర చికిత్సలు వృత్తియందు అనిశ్చితి, మానసిక అందోళనలు వ్యయములు. ఉద్యోగులు, వ్యాపారులు, పై అధికారుల నిరాదరణకు గురి అగుదురు భూ, గృహ నిర్మాణ, వివాహాది శుభకార్యములు, వాయిదా మేలు. ఉద్యోగులు, ఉన్నతాధికారులు, అన్ని రంగముల వారూ సమస్యలు ఎదుర్కొనుచూ మిశ్రమ ఫలితము నొందుదురు. తలకు మించిన అర్థిక భారములు, ఋణబాధలు బాధిస్తాయి. అయిననూ శనికి ఉచ్ఛస్థానము కలుగుటచే కొంతవరకు మూలధనం ఖర్చయిననూ అర్థిక పరిస్థితిని కొంతవరకు చక్కదిద్దుకో గలుగుతారు. గృహిణులు ఉష్ణ, విద్యుత్ సంబంధిత పరికరాలతో కడు జాగ్రత్త పాటించవలెను. ఆది, శుక్రవార నియమములు, సుబ్రహ్మణ్య, నవగ్రహ, దుర్గా చంద్రశేఖర స్తోత్ర పఠనము వలన సౌఖ్యము, కుటుంబమున యత్నసిద్ధి, ఆరోగ్య సిద్ధి కలుగును.



**వృశ్చికరాశి**

**ఆదాయం - 11 వ్యయం - 5 రాజపూజ్యం - 2అవమానం -6**

వీరికి గురుడు మే తరువాత అష్టమ స్థాన సంచార ప్రభావముచే అందోళన, కించిత్ కష్టము, వ్యయ ప్రయాసలు, నిరాశ ఆలోచనలు, శారీరిక శ్రమ, రెట్టించిన కృషి, కుటుంబ వృద్ధి గురించి ఆతురత, నరములు బలహీనత, తరచూ పోరు ఉండును. శని, రాహువులు ప్రభావముచే చేయు ప్రయత్నములు నిలబాటు, వృధా వ్యయ ప్రయాసలు, సన్మిత్ర వ్యయములు, అన్ని రంగాల యందు ఆందోళనలూ, అధిక శ్రమ కలుగుచుండును. భూ గృహ నిర్మాణములు, శుభకార్యములు, వాయిదా వేయుట అత్యుత్తమం. కోర్టు వ్యవహారములు, సత్వర పరిష్కారములే మేలు, లేకుంటే వదలవు. విద్యార్థులు, నూతన విద్యా ఉద్యోగములకై దూర ప్రయాణములు విరమించుట మేలు. సంవత్సర ప్రారంభమున తలచిన కార్యాలు శీఘ్రంగా పూర్తి కాగలవు. సంఘమున సత్కర్మలచే గౌరవ మర్యాదులు లభింపగలవు. గురువార నియమములు, లలితా విష్ణు పారాయణలు, ఆంజనేయ

దండక పఠనము వలన కుటుంబమందు సదవగాహన, శాంతి, భర్త, కుటుంబ సౌఖ్యములు కలుగును. మీరు రుద్రపారాయణ, అభిషేకాలు, నవ గ్రహలకు అభిషేకాలు, శని, గురువార నియమాలు, తరచూ సుందరాకాండ, హనుమాన్ చాలీసా, మండల దీక్షలు చేయుట వలన శ్రమ, త్రిప్పట, పోరు తగ్గి ఆరోగ్యముగా ఉండెదరు.



**ధనూరాశి**

**ఆదాయం - 14 వ్యయం -11 రాజపూజ్యం -5 అవమానం -6**

జూన్ నుండి స్వ శరీర పోషణను, భార్యాసుఖం, వాహన లాభం, బంధుమిత్ర సందర్శనలు శత్రు పరాజయం, సేవక లాభం, వివాహ శుభ కార్యములు ఫలించుట, నూతన కార్యాచరణములు, కొద్ది ఆటంకములతో ముందుకు నడుచుచుండును. ఆర్థిక లాభ వ్యయములు తరచుగా కలుగును మంత్రసిద్ధి, తీర్థ యాత్రాదికములు, అకాల భోజనాలు, అందరూ పలకరించుట, పుత్రులతో జగడాలు కలుగును. వస్తు, వాహన, అలంకారములు. భూ, పశులాభములు, నందు గౌరవము, సర్వత్ర సానుకూలత, కొంచెము లోభిత్వము కలిగి యుందురు. విద్యార్థులకు నూతన విద్యా, ఉద్యోగ రీత్యా ప్రయాణములు కలసి వచ్చును వివాహాది శుభకార్యములు చురుకుగా ఫలించును. శాస్త్ర సాంకేతిక కళాకారులకు అపూర్వ ధనాదాయం. స్త్రీలు అన్ని రంగములందు ముందడుగు వేయుదురు. కుటుంబమందు సత్సంబంధ బాంధవ్యములు నెరపుటకు విశేష కృషిచేయుదురు. ఆరోగ్యము స్థిరముగా ఉంటుంది. చాలా కాలంగా ఉంటున్న ఆర్థిక వ్యవహారములు పరిష్కారమునకు నోచుకుంటాయి. గృహములకు మరమ్మత్తులు లేదా నూతనములు ఏర్పాటు చేసుకుంటారు. రుద్ర కవచం, ఆంజనేయ స్తోత్ర పఠనచే సంతాన సాఫల్యత కలుగును.



**మకరరాశి**

**ఆదాయం - 2 వ్యయం -8 రాజపూజ్యం - 1 అవమానం -2**

వీరికి మే 31 వరకూ చాలా అనుకూల ఫలితము నిచ్చును. సంతాన సిద్ధి, ఉద్యోగ లాభము, ధైర్యము, కీర్తి ప్రతిష్టలు. మిశ్రమ ఫలితములు ఆర్థిక ఋణములు, లబ్ధి కలుగుచుండును. మాటకు గౌరవానికి లోటు రానివ్వరు, శని, రాహు కేతు ప్రభావంచే శిరస్సు, నాభి, పాదములు స్థానములందు అనారోగ్యములు, చికిత్సలు. వృథా, వ్యయ ప్రయాసలు, చేయు వృత్తిలో ఆటంకాలు అవరోధములు, సన్మిత్ర, బంధువ్యయం, క్షేత్ర సందర్శనములు, క్రతు ఆచరణలు కలుగును, విద్యార్థులు రెండవ ఛాన్స్ చూడ వలసివచ్చును. శతృవృద్ధి, వీరి ఎదుగుదలను చూసి ఓర్వలేనివారు అధికము. అయిననూ లెక్కించక అకుంఠిత పట్టుదలతో పురోగమనము చేయుదురు వీరు వత్సరముంతయూ ఆరోగ్యమును కడు జాగ్రత్తగా చూసుకొనవలెను ఉద్యోగులకు తమ విధి నిర్వహణ కత్తిమీద సాము మాధిరిగా అనిపిస్తుంది. అనుక్షణమూ అప్రమత్తత పాటించిన మేలు. శుభకార్యాలు, గృహ నిర్మాణములు, వ్యవహారములు స్వయంగా పరిశీలించి నిలుపుట మేలు.



**కుంభరాశి**

**ఆదాయం - 2 వ్యయం - 8 రాజపూజ్యం - 4 అవమానం -2**

వీరు గతము కంటే రెట్టించిన ఉత్సాహముతో ముందడుగు వేయుదురు. శని లగ్న, వ్యయాధిపత్యములు కలిగి భాగ్యమందు ఉచ్ఛస్థితి సంచారముచే మిశ్రమ ఫలితాలు ఇచ్చువాడయిననూ కుటుంబ కలహములు, విశేషంగా ధనలాభం, శుభమూలకముగా వ్యయము కలిగించును. గతమందలి వ్యవహార, మానసిక ఆందోళనలను తొలగించి స్తబ్దతగా ఉంచును. గురు ప్రభావముచే చంచలము, తేజోహీనము, లేకితనము తరచుగా ప్రదర్శించును. శుభకార్యాలలో పాల్గొనుటలో, దైవారాధన, విద్య విషయములలో బద్దకిస్తారు. ఔషధ సేవనలు చేస్తూంటారు, కటిప్రదేశము, ముఖము, చేతులు పాదముల యందు ఎలర్జీ పొందుతారు. స్త్రీలకు అన్ని రంగముల వారికి విశేషకృషి, సత్ఫలితాలు ఉంటాయి, విద్యార్థులకు మిశ్రమ ఫలితాలు. సంవత్సర ఆరంభమున ఆరోగ్యము అంతంత మాత్రముగా ఉంటూ ఆందోళనకు గురిచేస్తుంది. పుత్ర సంతానమును, వారియొక్క చదువు సంధ్యలు, నడవడిక గూర్చి మెళకువ కలిగి ఉండవలెను. ఆధ్యాత్మిక చింతన, మంత్రసిద్ధి, దేవాలయ సందర్శన చేయుదురు. సోదర మూలకంగా కొంత వ్యతిరేక భావాలు సూచితములు అయిననూ లెక్కించరు. సంవత్సరాంతమున సన్మిత్ర లాభాము, జయము.



**మీనరాశి**

**ఆదాయం - 14 వ్యయం -11 రాజపూజ్యం - 7 అవమానం -2**

వీరికి అధిక శ్రమ, మానసిక ఆందోళనలు, కార్యదీక్ష, మంత్ర సిద్ధి, అల్పాదాయం అసంతుష్టితో పనులు చేయుట, గురు ప్రభావముచే శరీక కృశింపు స్వతంత్ర ఆలోచనలు, చేయు వృత్తియందు ఆటంకములు, సోదర మూలక వృతిరేకతలు ధనవ్యయమును లెక్కించకుండుట బంధక్లేశములు, ప్రయాణాలు, కొంత లబ్ధి, గుప్త రోగములు, నేత్రబాధలు, కలుగుచూ కొంత నివారింపబడును, శని అధిక శ్రమ, మనస్సుకు చికాకు, నిరంతర కృషిచే చేయు వృత్తి యందు ప్రస్తుతం కంటే దీర్ఘ కాలమునకు లబ్ధి, శారీరక సహకారం లేకుండుట కుటుంబము గురించి తాపత్రయ పడుచుందురు. విద్యార్థులు అత్యధిక శ్రద్ధ కలిగి ఉన్నాగాని ఉత్తీర్ణులు కాలేరు. విద్యార్థులకు విదేశీ ప్రయాణములు వాయిదా మేలు. భూ గృహ నిర్మాణములు, తమతమ జాతకాలను పరిశీలింప చేసుకుని ఆచరించుట సర్వదా మేలు. బంధువులతోను, మిత్రులతోను అనుకోని విధముగా విరోధములు కలుగుచుండును. మాటతోందరచే సన్మిత్రులను దూరం చేసుకొంటారు. తదుపరి కాలమందు గొప్ప కార్యములు అసంపూర్తిగా నిలిచిపోవుట , ఘనరీతిలో ధన వ్యయములు మనసును కలవరపెడతాయి. నూతన వ్యాపార ఆరంభమునకై చేయు ప్రయత్నములను వాయిదా వేయుట ఉత్తమం హనుమాన్‌చాలీసా పారాయణ, శని గురువార నియమములు, లలితా అన్నపూర్ణ స్తోత్రపఠనము గావించుట చేశాంతి, లక్ష్మీవృద్ధి, సంతాన వృద్ధి కలుగును ప్రయాణముల యందు, వ్యవహారములు యందు. సంతతి విషయమందు అప్రమత్తత పాటించవలెను.

# శిరసు వుండగా మోకాలి పూజ

## సరళ

"**తొ**రగా గిన్నె లెయ్యండమ్మా" అంటూ వచ్చింది మంగి. "ఏమిటంత తొందర" అంటూ కమల వచ్చింది గిన్నెలతో. మావాసు పదోక్లాసు రాసేడమ్మా. పాసవడేమో అనే బెంగతో మాఅక్క వెళ్ళి చిలకజోస్యం చెప్పించుకుంటే ఇయాల ఫలితాలు వచ్చి పాసవుతాడని చెప్పారు. అలాగే ఇయాల ఫలితాలు తెలిసి పాసయేడమ్మా. అందుకే నేను ఎల్లి మాపిల్ల పెళ్లిమాటడుగుతా అంది వంగి. "నీకెప్పుడు పోతుందే ఈపిచ్చి? అనవసరంగా డబ్బు తగలెయ్యకు. ఇంతకీ ప్రశ్నకెంత ఇచ్చింది మీ అక్క అన్న కమలకు 'ఇరవై' మంగి జవాబు అంటే ఒకరోజు నీకు మూడిళ్ళలోవచ్చే జీతం పబ్లిక్ పరీక్షల రిజల్ట్స్ వచ్చే తేదీ ముందుగా చెప్తారు. అలాగే చిలక చెప్పినాలేకున్నా వాసు పాసవును. నీకన్నముందు మీ అక్కే నాకు చేసేది. అప్పుడు వాసుకి మా రవితోపాటు రెండేళ్ళ పాఠాలు చెప్పాను. తెలివైనవాడు కష్టార్జితం బుర్రలేక పోగొట్టుకుంటున్నారు అంటూ మంగి బుర్రకెక్కించాలని ప్రయత్నించింది కమల. ఇంతలో ఒకమనిషి భుజానికి సంచి, చేత్తో చిలకపంజరం పట్టుకుని "రండమ్మారండి" పంచరంగుల చిలక మీ భవిష్యత్తువున్న దున్నట్లుగా చెప్తుంది. ఇది శ్రీ శైలం కొండదేవత. "అని అరుస్తున్నాడు. అతనేనమ్మానేను సెప్పినతను  అంటూ మంగి ఆనందంగా అతన్నిపిలిచింది. కమల గుమ్మం లోనికి దారితీసింది. మంగి అప్పటికే అతన్నిపిలిచి అరుగుమీద కూర్చోపెట్టింది. చిలకజోశ్యుడు మంచినీళ్ళు త్రాగిహుషారుగా రంగంలోకి దిగేడు. రంగి తనకూతురి పెళ్లిగురించి అడిగింది. రు20/- చిలకకిస్తేకార్డుతీసి చూపిస్తుందని, చిలక శుభవార్త చెప్తే మరో రు20/-ఇవ్వాలని చెప్పాడు. ఆరోజే కమల ఇచ్చిన జీతంలో తీసి రు. 20/- చిలక ముందు పెట్టింది. చిలక నోటు యజమానికిచ్చి ఒకకార్డు తీసి మంగి చేతిలోపెట్టింది. దానిలో పెళ్ళవుతుంది అనివుంది. ఆమాత్రానికే మురిసిపోయి కమలవైపు సంబరంగాచూసింది మంగి. దానికే వినపడేలా ఎప్పుడు అందికమల. ఎప్పుడని అడిగిన మంగితో జోశ్యుడు మొదటే 'ఎప్పుడు'? పెళ్ళవుతుందని అడిగితేఒక ప్రశ్న పెళ్లి గురించి ఒకసారిఎప్పుడని మరోసారి మళ్ళీ రు 20/- ఇవ్వకపోతే చిలక చెప్పదు. అన్నాడు. మంగియిచ్చింది. చిలక చీటి "అతి వేగంగా" అని యిచ్చింది. మంగి ఆనందంతో జోశ్యుడికి దండాలుపెట్టింది. రు40/- యియ్యి పోవాలి అన్నాడు జోశ్యుడు. గుండె గుభేలుమన్న మంగి 2 ప్రశ్నలకి ఇచ్చాను బాబూ అంది. కానీ 2 సార్లు  శుభవార్తలే చెప్పింది. మరో రు 40/- ఇవ్వాలని గద్దించేడు. రెండు శుభవార్తలు ఒకదాని గురించేకద! కోపంగా చెప్పిందికమల. మంగి పిల్లపెళ్ళికి బట్టలు పెడతానని బ్రతిమాలింది జోశ్యుడు ఆగ్రహంతో మండిపడ్డాడు. జోశ్యుడు తనభాషలో చిలకతో ఏదోచెప్పగానే ఫ్రీగా అది ఒక చీటీ అందించింది. చదివిన మంగి గుండెలుబాదుకుని ఏడవసాగింది. జోశ్యుడు నీ అదృష్టానికి నేనేమి చేసేది రు.40/-యిస్తే నేను పూజ చేస్తాను అన్నాడు తాపీగా. ఆ చీటిలాక్కుని చదవిన కమల నీ మొగుడు నెలలో పోతాడు అని చూసిచీటీలన్నీ బలవంతంగా వొంపేసింది. పసుపు చీటీలో పరీక్షపాసవుతావు, త్వరలో పనిజరుగుతుంది, దావా గెలుస్తావు, పెళ్ళి అవుతుంది వంటి శుభవార్తలు, నల్లచీటీలో ఆక్సిడెంటు, పరీక్ష పోతుంది, లాంటి దుర్వార్తలు వంకరగా రాసివున్నాయి. కమల ఈ రాత ఎవరిది అని నిలదీసింది. వాడు నాదే అన్నాడు. రెండురంగుల చీటీలేమిటి అని గద్దించింది. వాడు శుభవార్తలకి పసుపు, చెడువార్తలకి నలువు పూస్తాముకదా! అన్నాడు. దానికి తీవ్రంగా కమల అదీకాక నీ చిలకకు ఏరంగు తియ్యాలో ఎలా తెలుస్తుంది ? రాసినవాటికి ఆధారమేమిటి ? అని నిలదీసింది. నాకు దైవశక్తి వుందని గర్వంగా చెప్పాడు వాడు. గుడ్ ఇప్పుడు నీగురించి చెప్పు అని వ్యంగ్యంగా కమల అడిగినదానికి  రౌద్రుడయ్యేడు వాడు. తొందరపాటుతో నీవుభర్త పిల్లలతో సహ ఏక్సిడెంట్లో పోతావు అని వున్న చీటి స్వయంగాతీసి కమలమీదకు విసిరేడు అయ్యో పాపంచిలకచేత తీయించడం మరిచిపోయేడు రు.20/- ఇవ్వనా అని తీవ్రంగాఅన్న కమలగొంతువినిఎదురింటి అనిల్ పోలీసుదుస్తులతో ప్రవేశించేడు, ఏమైంది ఆంటీ అంటూ. రాబాబూ సరైనవేళకు వచ్చావు అంటూ వివరించింది కమల, పోలీస్ డ్రెస్ చూడగానే చల్లగా జారబోతున్న చిలకజోశ్యుడ్ని ఆపి నేనువచ్చి పదినిముషాలయింది. ఎదురింట్లో ఏమిటీ సందడని చూస్తే మీరు ఇతనితో వాదిస్తున్నారు. మీరువుండండి ఆంటీ అంటూచిలకజోశ్యుడిని ఏరా రాస్కేల్ మర్యాదగా తన రూపాయలు ఇస్తావా లేక జైలులో త్రోయాలా అని గద్దించేడు లాఠీ చూపుతూ కిమ్మనకుండా చిలక జోశ్యుడు రు.40/- తీసి మంగి చేతిలోపెట్టేడు. చిటీ లలోది నిజం కాదనిచెప్పు. కష్టజీవుల రెక్కలకష్టం నీకక్కరకొస్తుందా ? అని కేకలేసింది కమల. వాడు మంగివద్దకు వెళ్ళి "బుద్ధిగడ్డితిని ఈపనిచేసేను తల్లీ క్షమించు " అని చెప్పిఅనిల్ కమలకు దండంపెట్టి భయంగా నిలబడ్డాడు. అనిల్ గంభీరంగా చుట్టుపక్కల మళ్ళీకనిపిస్తే తిన్నగా జైలులో తోసేస్తాను జాగ్రత్త అని గర్జించేడు. దండం పెట్టి చిత్తం   అంటూ చిలకపం జరం, జోలెతో పారిపోయేడు.కమల మంగిని నానా చివాట్లు పెట్టింది. బుద్దివచ్చిందమ్మా. మళ్ళీ జనమ లో  ఇలాంటివాటికి పోననిలెంపలేసుకుంది మంగి. మళ్ళీ చిలకజోశ్యుడి జాడలేదు. మంగికూతురికి ఆరునెలల్లో పెళ్లి అయింది.

పదిహేనేళ్ళు గడిచేయి. కమల కొడుకులిద్దరూ అమెరికాలో స్థిరపడ్డితల్లినికూడా తమతో వుంచేసేరు. ఇద్దరికీ పెళ్ళిళ్ళయియి. కమల కన్నా 1 సం. పెద్ద విమల, మొదట్లో యిద్దరు ఒకేవూళ్ళో వుంటూ ఒకరినొకరు కష్టసుఖాలలో ఆదుకుంటూ వుండడంతో వారిపిల్లలకి కూడా ఇద్దరమ్మలు అ అన్నభావం ఏర్పడింది. విమల పిల్లలు శుభ శేఖర్ కమల పిల్లలు రామ్‌గోపాల్ కూడా వయసుల్లో తేడా వున్నా ఒకే తల్లి పిల్లల్లా వుంటారు.

తాము కలిసి మూడేళ్ళుపైగా అయిందని నాలుగునెలలు తమతో వుండేలారమ్మని విమలకొడుకు శేఖర్ కోడలు సంధ్య ప్రేమగాపిలవటంతో కమల అక్కగారింటికి హైదరాబాద్ చేరింది. అక్కకూతురు శుభకూడా పిల్లలతో సెలవలకివచ్చింది. కమలని అందరూ ప్రేమగాచూస్తారు. ఆమెకీ అంతే కోడలు సంధ్యపిల్లలు, శుభ రోజు ఏదో ఒక చోటికి వెళ్ళేవారు. కమల విమలలు మాత్రం ఇంట్లోనే చిన్న నాటి కబుర్లతో టి.వి.తో గడిపేవారు.

ఒకనాటి సాయంత్రం శుభ సంధ్య బయటనుండివస్తూనే సోఫాలో చతికిలబడి హుషారుగా నాడీ జోస్యంవిన్నారా అని అడిగేరు. లేదమ్మా "అన్న విమలకు అక్కడనుండే వస్తున్నాం. వీళ్ళీవూరువచ్చిన నెలల్లో మా కోలీగ్స్ చాలామంది వెళ్ళేరు. అందరికి వీళ్ళు చెప్పినవవుతున్నాయి "అంది సంధ్య అలాగా" అంది కమల ఇదిగో నాటేప్. మీరే వినండి అంటూ సిడి ప్లేయర్ ఆన్ చేసింది సంధ్య మీపేరు ఫలానా అంటూ సంధ్య పేరే కాక వాళ్ళఅమ్మనాన్న భర్తపిల్లల పేర్లు కరెక్టుగా చెప్పారు. ఆమె ఎడ్యుకేషనల్ డిపార్ట్ మెంట్‌లో చాలా బాధ్యతగల ఉద్యోగం చేస్తున్న దని భర్త ఇంజనీర్ అని ఇద్దరు పిల్లలుకూడా బాగా పైకొస్తారని స్త్రీ కంఠం చెప్తోంది. టేప్ ఆగిపోయింది "నీవేమి వివరాలిచ్చావు సంధ్య" అని అడిగిన కమలకు అబ్బేనేను పుట్టినతేది ఇచ్చానంతే వాళ్ళని టెస్ట్ చేయటానికి నాగురించి చెప్పమంటే పెర్లన్నీ చెప్పారు. ప్రిన్సిపాల్ పోస్ట్ ఖాళీ అయింది. మళ్ళీ ఎల్లుండి వెళ్తాను. కెరీర్ గురించయితే రు.100/- ఇవ్వాలి. ముందు మనకి నమ్మకం కలిగితే చూద్దామనిఫీజ్ రు.50/- ఇచ్చి వెళ్ళేను "అంది సంధ్య చాలా తేలిగ్గా కమల అక్కతో" మన చిన్నప్పుడు ఎరుకలవాళ్ళు సోది చెప్తామని ఇళ్ళలో జొరపడిచేతులుచూసి భయపెట్టి డబ్బు గుంజ -వారుకాదే" అంది అవునే ఒకసారి అందరూ భోజనాలయి విశ్రాంతిగా కూర్చున్న వేళ ఒక ఎరుకలసోది వచ్చికడుపుతోవున్న నన్ను చూసిజరిగేది చెప్తానంటూ లోపలికి వచ్చి ముందు 2కేజి.ల బియ్యం. రు 100/-( ఏళ్ల క్రితం) తీసుకుని మగబిడ్డ పుడతాడని పెద్దప్రాణినికి ముప్పని చెప్పింది. దానితో అమ్మ అమ్మమ్మ హడలిపోయి ఆముప్పు నీవేతప్పించాలంటూ ఏడ్చే సరికి సోది ఒక కొత్త చీరలో 1 కేజిల బియ్యంపోసి రు 100/- ల దక్షిణతో తెమ్మనితాను పూజ చేసిముప్పు తప్పిస్తానంట్లే అమ్మ తెచ్చివ్వబోతుంటే నాన్న బజారునుండి వచ్చారు. జరిగినది తెలుసుకుని కోపంగా సోదిమనిషిని పోలీసుల కప్పగిస్తానని బెదిరించేసరికి ఉడాయించింది. నాన్న కోపంగా అమ్మ తోఇలాంటి పిచ్చిపన్లు మళ్లీ చేస్తేతను ఇల్లు వదిలి వెళ్లిపోతానని కేకలేసేరు. నాకు నార్మల్‌గా శేఖర్ ఇంట్లోనే పుట్టేడు. అంది విమల. మరీనాడు ఎరుకలవాళ్లుకొన్నాళ్ళు చిలక జోస్యంయిప్పుడు నాడీ జోస్యం చాలా బాగుంది. చదువుకున్న తెలివైనవారుదేముడిని నమ్మనివారు కూడా ఇలాంటి బుట్టలో పడిపోతున్నారు. అదే నాకాశ్చర్యంగా వుంది అంది కమల.

శుభ "పిన్నీ పుట్టినతేది ఇస్తే ఈ పేర్లందరివీ చెప్పటం చాలకష్టం కాదా? అంది." "మొత్తం టైమంతా నీవు వదినతో వున్నావా? " అని తల్లి అడిగిన దానికి "లేదమ్మాపాప బోర్ కొడుతున్న దంటే షాపింగ్ కి వెళ్ళేను. కానీ బర్త్ డేట్ ఇచ్చి నప్పుడు వున్నాను. అక్కడ వాళ్లని లోపలికి పిలవటానికి ఎంతసేపవుతుందని అగిగితే గంటపట్టవచ్చు అన్నారు. కానీ నేను వచ్చేసరికి వదిన లోపల వున్నది. అంది శుభ అక్కచెల్లిద్దరు బికరిముఖం ఒకరు చూసుకున్నారు. సంధ్య అన్నట్లే ఆశనివారం మధ్యాహ్నం తిరిగి నాడీజోస్యానికి వెళ్తూ "కారులో కనుక అందరం వెళ్దాం అదయేక కాసేపు లుంబిని గార్డెన్స్ చూసివద్దాం సరదాగా" అంటూ విమల, కమలలను కూడా బయల్దేరదీసింది శుభ తన ఫ్రెండింటికి పిల్లల్ని తీసుకుని లంచ్ కి వెళ్లింది.

జంటనగరాలలో నాడీజోస్యం మకాంచేయటంతో అందరికీతెలిసి జనం బాగావస్తున్నారు. ముగ్గురు ఆడవారు లోపలికి వెళ్ళేసరికిఇంటివసారాలో వేసిన కుర్చీలుచూపి కూర్చోమన్నారు కుర్రాళ్ళు ఒకరు జోస్యం ఎవరికి కావాలో వారిని పుట్టినతేథిటైము తెలిస్తే వ్రాసిమ్మని చెప్పాడు. మన ముగ్గురు వ్రాసిచ్చారు. తాళపత్రాలమీద (తాటిఆకులు) ఆతేదీతో సరిపోల్చి వెతికి తీసి పిలుస్తామని అంతవరకు అక్కడే రిలాక్స్ అవమనిలోపలకు వెళ్లిపోయేడు ఆకుర్రాడు 10 ని॥ లలో ఒకామెవచ్చి విమల తాళపత్రం యిక్కడ దొరకలేదని వాళ్ల కేరళ ఆఫీస్ నుండి తెప్పిస్తామని చెప్పి సంధ్య కమలలవి దొరికేయనివాళ్ళని లోపలకుపంపేడు. ముందు కమలకి చెప్పమని సంధ్యకోరగా తనతాటాకు తీసుకుని తమిళంలో ఒకతను మాట్లాడుతుంటేఒకామె దాన్ని తెలుగులో అనువదించి చెప్పడం ప్రారంభించినది. వాళ్ళిద్దరూ దేముడికి నమస్కరించేక స్త్రీ కమలతో ఆతాటాకు ఆమెదే అని నిర్ధారణకుతాము కొన్ని ప్రశ్నలడు గుతామని అది రైటయితే "ఉ" కొట్టమని లేకపోతే సైలెంట్ గా వూరుకోమని చెప్పింది.

ప్రశ్న : మీకెంతమంది తోబుట్టువులు నలుగురా? ముగ్గురా ? అయిదుగురా ఆరుగురా ? ఇలా అడుగుతూచివరకు ఆరుగురు అన్నప్పుడు కమల "ఊ" కొట్టగానేఒక కాగితంమీద నోట్ చేసుకున్నది. ఇదేపద్ధతిలో పిల్లల సంఖ్యకూడా నోట్ చేసుకుంది.

ప్రశ్న : ఇప్పుడు బ్రతికున్న వారినిమాత్రమే చెప్పాలంటూ మీకు అక్కలు 'అన్నలు ఒక చెల్లెలువేర్వేరు కాంబినేషన్లలో అడుగుతూఒకే అక్క అనగానే కమల "ఉ" కొట్టగానే ఒకకాగితంమీద నోట్ చేసుకున్నది. అదేవిధంగా ఎన్నేళ్ళకి పెళ్లయిందన్నది నోటికొచ్చినవి చెబుతూ "ఊ" అనగానే నోట్ చేసుకునేది.

**3ప్రశ్న**: మీ నాన్నగారి పేరు ఎన్ని అక్షరాలు? పైవిధంగా నెంబర్లు అడుగుతూ జవాబు రాబట్టింది 6 అన్నప్పుడు 'ఊ' అని. మొదటి అక్షరం శ, శా, క, కా,ప, పా, అలాగ 10 కాంబినేషన్స్ చెప్పాక, 'నా' అన్నప్పుడు ఆగింది. అలాగే మిగతా 5 అక్షరాలు. ఇదేపద్ధతి అమ్మపేరు, కమలపేరు, భర్త పేరు, పిల్లలపేర్లు. వీటికే 20 ని.లు అయింది. మీరు స్వంతఇల్లు, అద్దెఇల్లు, భవనం,అపార్ట్మెంట్ అని 'ఊ' కొట్టడంతో స్వంత ఇల్లు అని వ్రాసుకున్నది. పిల్లల దగ్గరున్నారా? భర్త వున్నాడా? పోయేడా? సెపరేట్ అయిపోయేరా? ఇలాగ అన్నీ దాదాపు అరగంట సేపు సాగింది. ఇద్దరూ లోపలికి వెళ్ళేరు. మరో ఇద్దరు వచ్చి, సంధ్య కెరీర్ గురించి అడగడానికి వచ్చిందని తెలిసి, తాము వ్రాసిన పాత కాగితం తీసుకుని వెళ్ళి, మళ్ళీ 10 ని. లలో వచ్చి సంధ్య భర్తకి గండం వుందని,మరో నెలలోగా ప్రిన్సిపాల్ అవుతుందని లేకపోతే 6 నెలల వరకు ప్రమాదాలు, జబ్బులు, విపరీతమైన ఖర్చు, మనోవ్యాధి తప్ప సుఖం వుండదని చెప్పారు. పరిహారమడిగిన సంధ్యకు 4వేల రు.ఇస్తే కేరళలో వున్న వాళ్ళ ఆశ్రమంలో సంధ్య భర్తపేరున ఆయుష్యహోమం, 40 రోజులు మిగతా శాంతులు జరిపిస్తామని,41వ రోజున ప్రసాదం, కుంకుమ ఇస్తామని చెప్పారు. సంధ్య తనవద్ద వున్న కేష్ 2వేలు, మిగతాదానికి చెక్ వ్రాసి వారికిచ్చింది.

మరో 10 ని. లో మొదటవెళ్ళిన జంటవచ్చి తమిళంలోవున్న తాళపత్రం పట్టుకువచ్చి కమలకి చదవమనిచ్చారు. ఆమె తనకాభాష రాదనటంతో, ఫరవాలేదని, ఆవిషయాలున్న కేసెట్ ఇస్తామని చెప్పి, కేసెట్ ఆన్ చేసేరు వాళ్ళు. అమెనుండి రాబట్టి నోట్ చేసుకున్న వివరాలంటే తలిదండ్రుల, ఆమె, భర్త, కొడుకుల పేర్లు, పెళ్లప్పటి ఆమెవయసు, స్వంత ఇంట్లో వుంటున్నట్లు మొత్తం అన్నీ చెప్పారు. ఇక వాళ్ళు స్వంతంగా చెప్పినవి - కమల పుట్టిన తేది(ఆమె ఇచ్చింది మొదట), సంవత్సరం, మాసం, తిథి, నక్షత్రం (డేట్ ఆఫ్ బర్త్, టైము వుంటే, ఇంటర్నెట్లో చూసి కంప్యూటర్ తెలిసిన కమలవంటి వారు యెవరయినా చెప్పవచ్చు) చెప్పారు. ఆరుగురు తోబుట్టువులకి ఒక్క అక్క మాత్రం బ్రతికున్నదని, అయిదుగురు పోయేరని (కొట్టివేత కరెక్టు పాపం) చెప్పారు. మీరు భర్తనుండి విడిపోయి, పిల్లల వద్ద అన్నీ వున్నా మనశ్శాంతి, తిండి, నిద్రలేక బాధపడుతున్నారు. ఈ మనోవ్యాధితో రెండేళ్ళలో కదలలేని స్థితి వస్తుంది. మంచంమీద 4ఏళ్ళు వున్నాక అప్పుడొక స్వామీజీ వచ్చి, మీకు శాంతినిస్తారు. మీకు, మీ కుటుంబానికి రాబోయే రెండేళ్ళు చెడ్డకాలం. అనుకోని ఆపదలు రాబోతున్నాయి. నవగ్రహశాంతి, మీ కుటుంబసభ్యుల పేర నక్షత్రజపాలు, హోమాలు చేయించాలి. నిజానికి అదంతా 10 వేల రు.ల పైనే అవుతుంది. ప్రస్తుతం సగండబ్బిస్తే, ఇవాళే మా కేరళ ఆశ్రమానికి ఫోన్ చేస్తే రేపే మొదలెడతారు. పూర్తవటానికి రెండు నెలలవుతుంది. మీరు వచ్చా నెల మిగతా 5 వేలు ఇవ్వాలి' కేసెట్ ఆగిపోయింది. ఆ స్త్రీ 'మీరేమయినా సందేహాలుంటే అడగ వచ్చునని' చెప్పగానే కమల, 'మా పిల్లలతో ఇండియా లేక అమెరికా లేక సింగపూర్లలో నేనెక్కడున్నాను? మా పిల్లలు నన్ను బాగా చూస్తారా లేదా? మాపిల్లలు మంచిజాబ్స్ లో వున్నారా, లేదా? అని అడిగింది. 'మీ జాతకం చూసి జ్యోతిష్యులు అవన్నీ చెప్తారు.' అన్నది స్త్రీ. 'ఓ అలాగా, జరగబోయేది చెప్పిన మీకు నేనడిగిన మూడుప్రశ్నల జవాబులు తెలియవు ఎందుకంటే మీరవి నన్నడగలేదు' అని నిలబడి, అక్కను, సంధ్యను లేవమని కమల వెళ్లబోతుంటే, ఆ స్త్రీ తెల్లబోతూ, 'పూజలకి డబ్బు' అని నసిగింది. వెంటనే కమల,' మీకిచ్చిన 300దండగే. మీరు స్వయంగా చెప్పిందల్లా జబ్బులలిస్ట్. నేను భగవంతుడిమీద నమ్మకం వున్నదాన్ని. నేనే స్వయంగా భగవంతుడి పూజ, ప్రార్థన చేసుకుంటున్నాను. నా పిల్లలు వచ్చి, 'అమ్మా, నాకు ఫలానాది కావాలంటే ఎంత కష్టమయినా, ఏవేళయినా చేసితీరతాను. మరొకరిచేత అడిగిస్తే మావాడికివ్వను. ఎందుకంటే వాడికి అడిగే హక్కు, చనువు అమ్మనయిన నావద్ద వుంది. దేముడూ అంతే. నాకు టైములేదు దేముడా, డబ్బిచ్చి మరొకరిచేత పూజ చేయిస్తాను. నా కోరికతీర్చు అంటే దేముడుకూడా నాకు టైము లేదు నీగొడవ వినడానికి పొమ్మంటాడు.శిరసు వుండగా మోకాలి పూజకి అర్థముందా? అయిన మనంచేసిన ఖర్మ మనంకాక ఎవరనుభవిస్తారు? డబ్బుతో చేయించే పూజలతో పాపం పోతుందా? అమాయకుల మనసులో లేనిపోని భయాందోళనలు రేపి డబ్బు చేసుకోవాలని చూడకండి' అని వాళ్ళ ముఖాల్లో నెత్తురుచుక్క లేకుండా కడిగేసి వీధిలోకి వెళ్ళిపోయింది. కిక్కురుమనకుండా విమల, సంధ్య అనుసరించేరు. యిల్లు చేరేసరికి అంతకుముందే వచ్చిన శుభ ఆత్రంగా ఎదురువచ్చింది, 'పిన్నీ, ఏమయింది?'అంటూ. కమలని గాంబీరంగా 'చూడండి పిల్లలూ! స్వార్థపరుడయిన మనిషికి, దేముడుకి పోలికా? అసలు మీరు దేముడ్ని నమ్మనప్పుడు, ఇటువంటి తల తోక లేని శాస్త్రాలు ఎలా నమ్ముతున్నారు? కళ్ళు, చెవులు, ముక్కు, నోరువంటి ప్రధానేంద్రియాలున్న తలకి చేయని పూజ, ఇవ్వని గౌరవం, మోకాలుకి దేనికి? తోటివారికి మన శక్తి మేరకు సహాయం చేయటమే దైవారాధన. దేముడ్ని కూడా విగ్రహంలో కాక మనుషుల లో చూడగలిగినవారు ధన్యులు.' అంటూ చిరునవ్వుతో లేచింది అక్కా, పద వాక్ కి వెళ్దాం' అంటూ కమల.

**Desi Big Bazaar,**
**Indian Grocery Stores**
**2789 152nd Ave NE,**
**Redmond, WA 98052**

desi b BIG bazaar
Indian grocery, produce and more......

# BelRed Dentists



## Prakashini Sahi D.D.S

Dr. Prakashini Sahi received her Degree in Bachelor of Arts in 1988 from Sweet Briar College in Virginia. In 1996, she received her Doctorate of Dental Surgery Degree from the University of Detroit, School of Dental. Dr Sahi has been practicing dentistry since 1996. She also enjoys teaching at Lake Washington Technical College to enthusiastic Dental Assistants.



## Kyle S. Blair, D.D.S

As a lifetime Washington resident, Dr. Kyle Blair graduated Cum Laude in three years at Pacific with a Bachelor of Science degree in Biology before coming back to Northwest to attend the University of Washington School of Dentistry. By staying up-to-date with the latest research and technology, and combining that with tried-and-true methods, he strives to achieve the highest level of quality the dental profession has to offer.



## Daniel Hwang, D.D.S

Dr. Hwang received his dental degree at the University of Pennsylvania School of Dental Medicine. He served as a captain/dentist in the U.S. Air force for 3 years active duty and has been in private practice ever since. Dr. Hwang is very gentle and caring with his patients. It is a privilege for him to meet different people and hear tidbits about themselves. During his free time he enjoys spending time with his wife, volunteering with his church's youth group, playing the keyboards, guitar, skiing, and hiking.



## Arundhati Sengupta B.D.S, M.S.D (Periodontist)

Dr. Sengupta received her BDS from R. Ahamed Dental Hospital, Kolkata India in 2001. In 2006 she received her Masters in dentistry from MGR University, Chennai India. In 2011 she received her masters in Periodontics from University of Washington where she got her extensive training for Implantology.



## Clara Rhieu, D.M.D (Pediatric Dentist)

A resident of Shoreline Washington, Dr. Rhieu received her bachelors degree in Biology at Cornell University, NY. In 2010, she completed her dental degree at Case Western Reserve University, Ohio. She was a recipient of the Deans award at Case Western School of Dental Medicine. She has also completed her Pediatric Dentistry training at Children's National Medical Center in Washington, DC. She has extensive training in all aspects of Pediatric dental care.




## Our services include:

- ***Sedation Dentistry*** *(Oral and Nitrous)*
- ***Cosmetic Dentistry*** *(Crowns, Veneers, Bridges, smile makeover)*
- ***Pediatric Dentistry***
- ***Root Canals, Re-treat Root canals***
- ***TMJ, Night/sports guards***

  ***Extractions*** *(Surgical/Wisdom teeth)*
- ***Implants & Implant crowns***
- ***Teeth Whitening***
- ***Dentures/Partials Emergency: same day treatment***
- ***Accepting kids as young as 6 months***

**belreddentist.com**




**Call 425.641.5000 for appointments**

**Mon-Fri 8 am - 6 pm**
**Sat 8 am - 4 pm**
We offer relaxed environment with TV/Movies and WiFi.

We accept most insurances.

Other languages spoken: Hindi, Tamil, Marathi, Punjabi, Romanian, Chinese, Korean and Persian.

**Conveniently located close to 520 and Microsoft-15436 Bel Red Road, Ste 200, Redmond, WA 98052**

SuveenVuppala
Phone: 425-445-4604
Real Estate Agent
RSVP Real Estate Inc.







" If you or your friend is in the market buying a home in Bellevue, Issaquah, Sammamish, Redmond areas, I am here to help you to find your dream home"

"Special Incentives/Credits for WATS Life/Annual members"

"Successfully closed hundreds of homes in Puget Sound areas for the past 6 years"



"For all your real estate needs, please contact: SuveenVuppala, Email: suveenv@ gmail.com, Tel# 425-445-4604"

for fun home buying experience....

ఉగాది శుభాకాంక్షలు